

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 18, అక్టోబర్ 2026 16 పేజీలు

ప్రకృతి పూలతో గౌరమ్మకు పూజలు పల్లెలు..

పట్టణాల్లో పండుగ సందడి

ఆటపాటలతో అలరించనున్న ఆడపడుచులు



నేడు సద్దుల బతుకమ్మ

2లో

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: పూలను పూజిస్తూ.. ప్రకృతిని ఆరాధిస్తూ.. ఆటపాటలతో ఆనందాన్ని పంచుతూ తెలంగాణ ఆడపడుచులు జరుపుకొనే బతుకమ్మ పండుగలో నేడు కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. తొమ్మిది రోజుల వేడుకలకు ముగింపుగా నిర్వహించే సద్దుల బతుకమ్మ సంబురాలకు జగిత్యాల జిల్లా ముస్తాబైంది. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి గౌరమ్మను కొలిచేందుకు మహిళలు సిద్ధమయ్యారు. పల్లెలు, పట్టణాల్లో పూల పరిమళాలు వెదజల్లుతుండగా.. సంప్రదాయ గీతాలు, కోలాటాలు, సామూహిక వేడుకలతో పండుగ వాతావరణం నెలకొననుంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, కుటుంబ అనుబంధాలకు, ప్రకృతి ప్రేమకు అద్దం పడుతోంది.

రామగుండంలో

గులాబీ ఆపరేషన్!

18 మందితో కీలక భేటీ .. మరో 15 మందిపై చర్చ

అధికార పార్టీకి ప్రత్యామ్నాయ యత్నం?

2028 ఎన్నికలే లక్ష్యంగా అడుగులు

2లో

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం రాజకీయాల్లో తాజా మాజీ కార్పొరేటర్ల సమావేశం ఆసక్తికర చర్చకు తెరలేపింది. నగరపాలక సంస్థకు చెందిన 18 మంది తాజా మాజీ కార్పొరేటర్లు సమావేశమై ప్రాంత అభివృద్ధి, స్థానిక ప్రజా సమస్యలు, భవిష్యత్తు రాజకీయ కార్యాచరణపై చర్చించారు. 2028 అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని నియోజకవర్గంలో తమ పట్టును బలోపేతం చేసుకునే దిశగా సమాలోచనలు జరిపినట్లు తెలిసింది.అధికార పార్టీకి వ్యతిరేకంగా ప్రత్యా మ్నాయ రాజకీయ సమీకరణాలకు అవకాశం ఉందన్న చర్చ ఈ భేటీతో ప్రాధాన్యం సంతరించుకుంది.

బీర్‌పూర్‌లో మద్యం విక్రయాలపై 2లో

అనుమానాలు!

ఎమ్మార్పీకి మించి వసూళ్లంటూ ఆరోపణలు.. బెల్ట్ షాపుల నిర్వహణపై ప్రశ్నలు..

బీర్‌పూర్, ప్రభాతవార్త:జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో మద్యం విక్రయాల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. వైన్స్‌ల మధ్య సిండికేట్ తరహా వ్యవహారాలు సాగుతున్నాయనే ఆరోపణలతో పాటు, గ్రామాల్లోని బెల్ట్ షాపుల్లో మద్యం సీసాలపై ముద్రించిన గరిష్ఠ చిల్లర ధర (ఎమ్మార్పీ) కంటే అధికంగా వసూలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మద్యం సీసాలపై ప్రత్యేక స్టిక్కర్లు, విక్రయ కేంద్రాలకు సరఫరా, బెల్ట్ షాపుల నిర్వహణపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



బీర్‌పూర్‌లో మద్యం
విక్రయాలపై అనుమానాలు!

ఎమ్మార్పీకి మించి వసూళ్లు?

బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసే వినియోగదారుల నుంచి ఎమ్మార్పీ కంటే అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు చర్చకు వస్తున్నాయి. కొన్ని మద్యం సీసాలపై ప్రత్యేక స్టిక్కర్లు కనిపిస్తున్నాయనే ప్రచారం నేపథ్యంలో వాటి ఉద్దేశంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్టిక్కర్లకు అధికారిక అనుమతి ఉందా? వాటి ఆధారంగా అదనపు ధరలు వసూలు చేస్తున్నారా? అన్నది తేలాల్సి ఉంది. సీసాలపై ముద్రించిన ధరలు, విక్రయ బిల్లులు, స్టాక్ వివరాలను పరిశీలిస్తే వాస్తవాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. నిబంధనల ఉల్లంఘనలు జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

వైన్స్‌ల మధ్య సిండికేట్ ఉందా?

మండలంలోని వైన్స్‌ల మధ్య సమన్వయంతో కూడిన వ్యాపార వ్యవహారాలు సాగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. మద్యం సరఫరా, విక్రయ ధరల విషయంలో ఏవైనా ఒప్పందాలు ఉన్నాయా? బెల్ట్ షాపులకు మద్యం ఏ మార్గంలో చేరుతోంది? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అయితే సిండికేట్ వ్యవహారాలు జరుగుతున్నాయనే ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కాలేదు. సంబంధిత రికార్డులు, కొనుగోలు బిల్లులు, స్టాక్ వివరాలను పరిశీలిస్తే ఈ అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

గ్రామాల్లో బెల్ట్ షాపులపై నిఘా ఏదీ?

మండలంలోని పలు గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని చోట్ల వీటి నిర్వహణకు టెండర్లు నిర్వహిస్తున్నారనే ప్రచారం కూడా వినిపిస్తోంది. ఈ వ్యవహారంపై అధికారిక ఆధారాలు వెల్లడికావాల్సి ఉంది. వైన్స్‌ల నుంచి మద్యం సరఫరా అవుతున్న తీరును అధికారులు పర్యవేక్షిస్తున్నారా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

మద్యం నాణ్యతపై స్పష్టత ఏదీ?

బ్రాండెడ్ మద్యం నాణ్యతపై కొందరు వినియోగదారులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారనే చర్చ కూడా వినిపిస్తోంది. అయితే ఫిర్యాదులు, పరీక్షలు, ఆధారాలు లేకుండా కల్తీ జరిగిందని నిర్ధారించలేం. అనుమానాస్పద సీసాల సీళ్లు, బ్యాచ్ నంబర్లు, సరఫరా వివరాలను పరిశీలించి అవసరమైతే నమూనాలను ప్రయోగశాలకు పంపించాలి. ప్రజారోగ్యానికి సంబంధించిన అంశం కావడంతో నాణ్యతపై వచ్చే ఫిర్యాదులను అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది.

ఆరోపణలపై దృష్టి సారించాం: సీఐ మనీషా

బీర్‌పూర్ మండలంలో మద్యం విక్రయాలు, బెల్ట్ షాపులు, సిండికేట్ వ్యవహారం, ఎమ్మార్పీ కంటే అధిక ధరల వసూళ్లపై వస్తున్న ఆరోపణలపై దృష్టి సారించినట్లు ధర్మపురి ఎక్సైజ్ సీఐ మనీషా తెలిపారు. ఈ విషయాలు తన దృష్టికి ఇప్పుడిప్పుడే వస్తున్నాయని, అవసరమైన చోట్ల తనిఖీలు నిర్వహించి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు గుర్తిస్తే బాధ్యులపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ష్టం చేశారు.

జమ్మికుంట బస్టాండ్‌లో కత్తులతో దాడి

నలుగురు యువకులకు గాయాలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: జమ్మికుంట పట్టణంలోని బస్టాండ్ పరిసరాల్లో కత్తులతో దాడి ఘటన కలకలం రేపింది. వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన యువకులు ఇరువర్గాలుగా విడిపోయి కత్తులతో దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో చిన్నాల అనిల్, మహేష్, శ్రీకాంత్, సాయి అనే నలుగురు యువకులకు తీవ్ర గాయాల య్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆర్థిక లావాదేవీల కారణంగానే ఈ దాడి జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పూల పండుగకు వేళాయె!

నేడు సద్దుల బతుకమ్మ సంబురం
ప్రకృతి పూలతో గౌరమ్మకు పూజలు
పల్లెలు.. పట్టణాల్లో పండుగ సందడి
ఆటపాటలతో అలరించనున్న ఆడపడుచులు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: పూలను పూజిస్తూ.. ప్రకృతిని ఆరాధిస్తూ.. ఆటపాటలతో ఆనందాన్ని పంచుతూ తెలంగాణ ఆడపడుచులు జరుపుకొనే బతుకమ్మ పండుగలో నేడు కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. తొమ్మిది రోజుల వేడుకలకు ముగింపుగా నిర్వహించే సద్దుల బతుకమ్మ సంబురాలకు జగిత్యాల జిల్లా ముస్తాబైంది. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి గౌరమ్మను కొలిచేందుకు మహిళలు సిద్ధమయ్యారు.

పల్లెలు, పట్టణాల్లో పూల పరిమళాలు వెదజల్లుతుండగా.. సంప్రదాయ గీతాలు, కోలాటాలు, సామూహిక వేడుకలతో పండుగ వాతావరణం నెలకొననుంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, కుటుంబ అనుబంధాలకు, ప్రకృతి ప్రేమకు అద్దం పడుతోంది.

పూలతో ప్రకృతి సోయగం

బతుకమ్మ అంటేనే పూల పండుగ. ప్రకృతిలో సహజంగా లభించే వివిధ రకాల పూలను సేకరించి, వరుసలుగా పేర్చి బతుకమ్మను రూపొందించడం ప్రత్యేకత. ఒక్కో వరుసలో ఒక్కో రంగు పూలు.. వాటి మధ్యలో గుమ్మడి పూల అలంకరణ.. వెరసి బతుకమ్మలు కనువిందు చేస్తాయి. పూలను కేవలం అలంకరణకు పరిమితం చేయకుండా ప్రకృతి ప్రసాదించిన వరంగా భావించి పూజించడం ఈ వేడుకలోని అంతరార్థం. ప్రకృతితో మమేకమై జీవించాలనే సందేశాన్ని బతుకమ్మ అందిస్తోంది.

ఆడపడుచుల ఆటపాటలు

సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళల సందడే ప్రధాన ఆకర్షణ. సంప్రదాయ వస్త్రధారణలో ముస్తాబైన మహిళలు, యువతులు బతుకమ్మల చుట్టూ వలయాకారంలో నిలబడి చప్పట్లు కొడుతూ జానపద గీతాలు ఆలపిస్తారు. లయబద్ధమైన అడుగులు, సంప్రదాయ పాటలు వేడుకకు ప్రత్యేక శోభను తీసుకొస్తాయి. పుట్టింటికి వచ్చిన ఆడపడుచులు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఇరుగుపొరుగు వారితో కలిసి పండుగను జరుపుకోవడం ఆత్మీయతకు నిదర్శనం. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు మహిళలందరినీ ఒకచోట చేర్చి ఐక్యతను చాటే ఈ వేడుక తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందిస్తోంది.

సద్దులకు ప్రత్యేక ప్రాధాన్యం

బతుకమ్మ పండుగలో చివరి రోజైన సద్దుల బతుకమ్మకు ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది. మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజించి కుటుంబ సౌభాగ్యం, పిల్లల ఆయురారోగ్యాలు, పాడిపంటల సమృద్ధి కోసం ప్రార్థిస్తారు. పులిహోర, నువ్వుల అన్నం, పెరుగన్నం, కొబ్బరి అన్నం తదితర సంప్రదాయ ప్రసాదాలను తయారుచేసి నైవేద్యంగా సమర్పిస్తారు. అనంతరం ఆచారాల ప్రకారం బతుకమ్మలను నిమజ్జనం చేసి గౌరమ్మకు వీడ్కోలు పలుకుతారు. భక్తి, సంప్రదాయం, ప్రకృతి ఆరాధన కలగలిసిన ఈ వేడుక తెలంగాణ జీవనశైలిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.

జిల్లా అంతటా పండుగ కోలాహలం

సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని జగిత్యాల జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో మహిళలు ఏర్పాట్లు చేసుకున్నారు. పూల సేకరణ, బతుకమ్మల తయారీ, పూజా సామగ్రి సిద్ధం చేసుకోవడంలో నిమగ్నమయ్యారు. ప్రధాన కూడళ్లు, ఆలయాల పరిసరాలు, వేడుకలు నిర్వహించే ప్రదేశాలు పండుగకు వేదికలుగా మారనున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి సంబురాల్లో పాల్గొనేందుకు ఆడపడుచులు ఉత్సాహం చూపుతున్నారు. బతుకమ్మ వేడుకలు మహిళల సామాజిక ఐక్యతకు, పరస్పర సహకారానికి ప్రతీకగా నిలుస్తున్నాయి.

ప్రకృతిని కాపాడుకుందాం

ప్రకృతి పూలతో పండుగను జరుపుకోవడం పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యాన్ని గుర్తుచేస్తోంది. వేడుకల సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నిమజ్జనం అనంతరం పూల వ్యర్థాలను సక్రమంగా తొలగించడం ద్వారా పండుగను పర్యావరణహితంగా నిర్వహించవచ్చు. సంప్రదాయాలను కాపాడుకుంటూనే ప్రకృతిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత.

తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం

బతుకమ్మలో పూల సౌందర్యం కనిపిస్తే.. దాని చుట్టూ ఆలపించే పాటల్లో తెలంగాణ జీవన సంస్కృతి ప్రతిధ్వనిస్తుంది. మహిళల ఆత్మీయత, కుటుంబ బంధాలు, ప్రకృతి ఆరాధన, సామాజిక సామరస్యం ఈ పండుగలో అంతర్లీనంగా ఉన్నాయి. నేటి సద్దుల బతుకమ్మ వేడుకలతో జగిత్యాల జిల్లా పూల సోయగాలు, సంప్రదాయ గీతాలు, ఆడపడుచుల ఆనందోత్సాహాలతో కళకళలాడనుంది. తరతరాలుగా వస్తున్న ఈ సాంస్కృతిక వైభవం భావితరాలకు అందాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షిస్తున్నారు.



రామగుండంలో గులాబీ ఆపరేషన్!

18 మందితో కీలక భేటీ .. మరో 15 మందిపై చర్చ
అధికార పార్టీకి ప్రత్యామ్నాయ యత్నం?
2028 ఎన్నికలే లక్ష్యంగా అడుగులు

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం రాజకీయాల్లో తాజా మాజీ కార్పొరేటర్ల సమావేశం ఆసక్తికర చర్చకు తెరలేపింది. నగరపాలక సంస్థకు చెందిన 18 మంది తాజా మాజీ కార్పొరేటర్లు సమావేశమై ప్రాంత అభివృద్ధి, స్థానిక ప్రజా సమస్యలు, భవిష్యత్తు రాజకీయ కార్యాచరణపై చర్చించారు. 2028 అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని నియోజకవర్గంలో తమ పట్టును బలోపేతం చేసుకునే దిశగా సమాలోచనలు జరిపినట్లు తెలిసింది.అధికార పార్టీకి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ రాజకీయ సమీకరణాలకు అవకాశం ఉందన్న చర్చ ఈ భేటీతో ప్రాధాన్యం సంతరించుకుంది. సమావేశంలో పాల్గొన్న వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం, మరో 15 మంది మాజీ కార్పొరేటర్లు సైతం భారత రాష్ట్ర సమితిలో చేరే అంశంపై సమాయత్తమవుతున్నారన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.స్థానిక సమస్యలపై ప్రజలకు అందుబాటులో ఉండటం, పరస్పర సమన్వయంతో పనిచేయడం, రాబోయే ఎన్నికల నాటికి రాజకీయంగా బలపడటం వంటి అంశాలపై మాజీ కార్పొరేటర్లు దృష్టి సారించినట్లు సమాచారం. ఈ పరిణామాలు రామగుండం రాజకీయాల్లో ఎలాంటి మార్పులకు దారితీస్తాయన్నది చర్చనీయాంశంగా మారింది. మరో 15 మంది చేరికపై స్పష్టత వస్తేనే ఈ రాజకీయ సమీకరణాలపై మరింత స్పష్టమైన అంచనా ఏర్పడనుంది.

గండు సంజీవ్ సేవలు మరువలేనివి కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం

ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ మేరకు శనివారం జూలపల్లి బస్టాండ్‌లో గండు సంజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. గండు సంజీవ్ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలందించిన నాయకుడని అన్నారు.పార్టీ అభివృద్ధి కోసం,కార్యకర్తల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి,కాంగ్రెస్ బలోపేతానికి నిరంతరం కృషి చేసిన సంజీవ్ అన్నగారు తమ మధ్య లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన మరణంతో కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని అన్నారు.గండు సంజీవ్ ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండేవారని,పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేసేవారని తెలిపారు.ఆయన చేసిన సేవలు, చూపిన మార్గం పార్టీ శ్రేణులకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.సంజీవ్ అన్న లేని లోటు కాంగ్రెస్ పార్టీకి ఎవరూ తీర్చలేరని అన్నారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిదురి శ్రీనివాస్,మాజీ యూత్ కాంగ్రెస్ జూలపల్లి ప్రధాన కార్యదర్శి కోరేపు సంపత్,ముమ్మాడి రవి, అమరగాని సాయి గౌడ్,చెరుకు కనకయ్య,చింతమల్ల రాములు,ఎండీ అజీజ్,అట్లపల్లి మోహనయ్య,బెజ్జంకి సంతోష్,కళ్లపల్లి ముండయ్య,నెరువట్ల మల్లయ్య తదితరులు పాల్గొని గండు సంజీవ్‌కు ఘనంగా నివాళులర్పించారు.



మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎస్పీ

రికార్డులను పరిశీలించి పోలీసు అధికారులకు పలు సూచనలు

మల్లాపూర్ ప్రభాతవార్త:మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులను, కేసులకు సంబంధించిన వివరాలను పరిశీలించి, పోలీస్ స్టేషన్ నిర్వహణ తీరును సమీక్షించారు. విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని సంబంధిత పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.తనిఖీలో భాగంగా స్టేషన్‌లోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన డీఎస్పీ రాములు, వాటిని ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల సమస్యల పట్ల తక్షణమే స్పందిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించినట్లు తెలిసింది.పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న డీఎస్పీకి సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అనిల్ కుమార్ ఇబ్రహీంపట్నం మెట్టుపల్లిఎస్ఐ నవీన్ కుమార్, మల్లాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై నవీన్ యాదవ్ పాల్గొన్నారు.పోలీస్ స్టేషన్‌లోని రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధుల తీరును పరిశీలించిన డీఎస్పీ రాములు సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. పోలీసు అధికారులు, సిబ్బంది



సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, పోలీసులపై ప్రజలకు నమ్మకం పెరిగేలా సేవలందించాలని సూచించారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి అధికారి అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా సూచించినట్లు తెలిసింది.

రైతంగ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

సహకార సంఘాలతో రైతుల అభివృద్ధి

సహకార సంఘాల ద్వారా ఎరువులు విత్తనాలు అందజేయాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రైతాంగ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తున్నదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ కొలుగూరి దామోదర్ రావు, నూతన కార్యవర్గ సభ్యులు,మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బూరి మల్లేశం ల ప్రమాణ స్వీకార మహోత్సవానికి జగిత్యాల పట్టణ ఎల్ ఎల్ గార్డెన్స్ లో రైతు సేవా సంకల్ప సభ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో మార్కెట్ల అభివృద్ధికి పలు చర్యలు చేపట్టినట్లు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. దశాబ్ద కాలంగా నిరుపయోగంగా ఉన్న రైతు బజార్‌ను తిరిగి వినియోగంలోకి తీసుకురావడంతో ప్రస్తుతం అది రైతులకు లాభసాటిగా మారిందని పేర్కొన్నారు. చల్గల్ వ్యవసాయ మార్కెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1.80 కోట్ల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా జగిత్యాల బీట్ బజార్‌లో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.బీట్ బజార్ ఎల్ ఎల్ గార్డెన్స్ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ, కొందరు ప్రతిపక్ష సీనియర్ నాయకులు కావాలనే అడ్డంకులు సృష్టించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా జగిత్యాల అభివృద్ధిని ఆపడం ఎవరి వల్లా కాదని అన్నారు.జగిత్యాల పట్టణ ప్రజలు, రైతుల సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార



సంఘాల నూతన కార్యవర్గ సభ్యులు రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేయాలని ఆకాంక్షించారు. రానున్న ఎల్నినో ప్రభావం దృష్ట్యా రైతులు ఆరుతడి పంటలు సాగు చేసే విధంగా చొరవ చూపాలని అన్నారు. ఎల్ నీ నో ప్రభావం వల్ల వర్షాలు తగ్గాయని, కరెంటు ఉత్పత్తి సైతం తగ్గింది అని రైతులు ఆలోచన చేయాలని కోరారు.రైతుల పక్షాన ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ఏఎంసి చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం టి పి సి సి సెక్రటరీ బండ శంకర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల ముకుందం రౌతు గంగాధర్ రవీందర్ రావు మాజీ జడ్పీటీసీ పెండెం రాములు మాజీ ఏఎంసి చైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి మాజీ పాక్స్ చైర్మెన్ సదాశివ రావు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్ కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ చిక్కుల భూమయ్య పాక్స్ డైరెక్టర్ లు అదరవేని రాజయ్య,మంచాల మల్లేశం,నట్టి వెంకటేశం, బల్లని సారయ్య,రేగుంట దుబ్బవ్వ,పునుగోటి పురుషోత్తం రావు,నీరటి గంగారెడ్డి, జుంబర్తి శంకర్,బొల్లె గంగయ్య,కేతి రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,నాగిరెడ్డి గంగారెడ్డి,చమిల్ల మంజుల,కౌన్సిలర్ లు సర్పంచులు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలను పర్యవేక్షించిన తహసీల్దార్ దత్తు ప్రసాద్,

గ్రామపంచాయతీ పాలకవర్గం తెలంగాణ సంస్కృతి,

సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ ఉపసర్పంచ్ కొప్పుల మహేష్

జూలపల్లి,ప్రభాతవార్త: తెలంగాణ సంస్క ృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలను జూలపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జూలపల్లి మండల తహసీల్దార్ దత్తు ప్రసాద్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు వేడుకలను పర్యవేక్షించారు.[గామంలో బతుకమ్మ వేడుకలు సజావుగా జరిగేలా ఏర్పాట్లను పరిశీలించారు. మహిళలు,యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు.గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు,సాంస్క ృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ గ్రామంలో ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది.వేడుకల సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం స్థానిక ఏర్పాట్లను పర్యవేక్షించగా, తహసీల్దార్ దత్తు ప్రసాద్ వేడుకల నిర్వహణ తీరును పరిశీలించారు. బతుకమ్మ మన సంస్క ృతికి ప్రతీక.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ కొప్పుల మహేష్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్క ృతి,సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి లచ్చయ్య,జూలపల్లి మండల తాహసిల్దార్



సిబ్బంది రవీందర్ రావు,జూలపల్లి మండల వ్యవసా య మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాఠకుల అనిల్,గ్రామపంచాయతీ పాలక ్వర్గ సభ్యులు బొంగాని వనిత రమేష్,మాన్నుమడ్ల శ్రీనివాస్, అమరగాని సాయి తదితరులు పాల్గొన్నారు.

శాంతియుతంగా దసరా వేడుకలు జరుపుకోవాలి.ఏసిపి గజ్జి కృష్ణ.



కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త మండల కేంద్రంలోని ఆయా గ్రామాలలో మంగళవారం జరుపు కొను దసరా పండుగ వేడుకలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటి కలహాలకు తావు ఇవ్వకుండా ప్రజలు పోలీసు సిబ్బందికి సహకరించాలని ఆయన ప్రజలను కోరారు గ్రామాలలో ఉన్న యువతీ యువకులు చట్టాన్ని అధిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐ రంజిత్. ఎస్సై సుధాకర్.ఏఎస్ఐ నీలిమ పోలీస్ సిబ్బంది గ్రామస్తులు ఉన్నారు.

నేరాలు-దారుణాలు

తోటి ప్రయాణికురాలికి ఆపన్నహస్తం....

బస్సులో యువతికి ఫిట్స్ .. వెంటనే స్పందించిన ప్రయాణికుడు



సుల్తానాబాద్, ప్రభాతవార్త: ఆపదలో ఉన్న తోటి ప్రయాణికురాలికి సాయం అందించి అబ్దుల్ హకీమ్ మాన వత్వాన్ని చాటుక ున్నారు. హైదరాబాద్ నుంచి గోదావరిఖనికి వెళ్తు న్న ఆర్టీసీ బస్సులో శనివా రం ఓ యువతి అకస్మా త్తుగా ఫిట్స్ వచ్చి స్పృహ కోల్పోయింది. వెంటనే స్పందించిన అబ్దుల్ హకీమ్ ఆమెను సుల్తానా బాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యసేవలు అందేలా చూశారు.వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ నుంచి గోదావరిఖనికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు సుల్తానాబాద్ సమీపానికి చేరుకోగానే అందులో ప్రయా ణిస్తున్న యువతి అకస్మాత్తుగా అస్వస్థతకు గురై కిందపడిపోయింది. ఫిట్స్ రావడంతో స్పృహ కోల్పోయిన ఆమె పరిస్థితిని గమనించిన ప్రయా ణికులు ఆందోళనకు గురయ్యారు. అదే బస్సులో ప్రయాణిస్తున్న అబ్దుల్ హకీమ్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించి యువతిని సుల్తానా బాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు తక్షణమే అత్యవసర వైద్యసేవలు అందించారు. దీంతో యువతికి సకాలంలో చికిత్స అందింది.ఆపద సమయంలో మానవతా దృక్పథంతో వ్యవహరించి యువతికి అండగా నిలిచిన అబ్దుల్ హకీమ్‌ను స్థానికులు, ఆర్టీసీ సిబ్బంది, తోటి ప్రయాణికులు అభినందించారు. కష్టకాలంలో స్పందించి సాయం చేయడం ద్వారా ఆయన పలువురి ప్రశంసలు అందుకున్నారు.



పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ఐదుగురు వ్యక్తులు అదుపులోకి.. రూ.4,850 నగదు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: గోదావరిఖని సప్తగిరి కాలనీలో పేకాట ఆడుతున్న ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం తెల్లవారుజామున నార్కోటిక్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ నేతృత్వంలో ఎస్ ఐ దీకొండ రమేష్, సిబ్బంది నమ్మదగిన సమాచారం మేరకు గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పేకాట స్థావరంపై దాడి చేశారు. పేకాడుతున్న మహమ్మద్ తాజుద్దీన్ (లక్ష్మీనగర్), బండారి సందీప్ సుధాకర్, లింగంపల్లి శివ, నెరెల్ల రాజు, కీర్తి హరీష్ (సప్తగిరి కాలనీ)లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.4,850 నగదు, 4 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను, స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చట్టపరమైన చర్యల కోసం గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులకు అప్పగించారు.

రక్తదానం చేసి గర్భిణికి ప్రాణదానం



మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త: మెట్‌పల్లి పట్టణంలోని రేగుంటకు చెందిన తెడ్డు లాస్య అనే గర్భిణికి అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో శ్రీ త్రిశక్తి దేవాలయ దీక్షా స్వాములు ఉషకోల ధనుష్, ఆడెపు రాజేష్ స్పందించి శనివారం రక్తదానం చేశారు. బ్లడ్ బ్యాంకులో రక్తం లభించని సమయంలో ముందుకొచ్చి సాయం చేసిన స్వాములకు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ కమిటీ నాయకులు ద్యావనపెల్లి రాజారాం, అన్నం నాగరాజు, గుజ్జేటి శ్రీనివాస్, బేతు భాస్కర్ తదితరులు స్వాములను అభినందించారు.

కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్‌లో అక్రమ లేఅవుట్లపై నిలదీత

సర్వే నెంబర్ 1490 అక్రమ రిజిస్ట్రేషన్లపై బీజేపీ కౌన్సిలర్ల ఆగ్రహం

కోరుట్ల, ప్రభాతవార్త: కోరుట్ల పట్టణ మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో బిజెపి కౌన్సిలర్లు అక్రమ లేవట్ల నిలదీత పై దుమారం రేగింది. పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న సర్వే నెంబర్ 1490, సబ్ డివిజన్ లలో అనధికార లేఅవుట్లు, ఎఫ్టిఎల్ పరిధిలో ప్లాట్లు, అక్రమ రిజిస్ట్రేషన్లు, మున్సిపల్ ఆదాయానికి జరుగుతున్న గండిపై కోరుట్ల పట్టణ 11వ వార్డు కౌన్సిలర్, బీజేపీ పట్టణాధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. కోరుట్ల విపక్ష కౌన్సిలర్ల నేతృత్వంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల కౌన్సిలర్లు ఏకమై మున్సిపల్ కమిషనర్, చైర్మన్‌లకు సంయుక్తంగా వినతి పత్రాన్ని అందజేశారు. సామాన్య ప్రజల సొమ్మును కాపాడాలని, అనుమతులు లేని అక్రమ లేఅవుట్ వ్యాపారాన్ని తక్షణమే అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. కోరుట్ల పట్టణ సర్వే నంబర్ 1490, దాని సబ్ డివిజన్లలో అధికారుల ఉత్తర్వులను బహిరంగంగా ఉల్లంఘిస్తూ రిజిస్ట్రేషన్లు సాగుతున్నాయని కౌన్సిలర్లు ఆధారాలను బయటపెట్టారు. ఈ భూమి అనధికారిక లేఅవుట్ అని, ఇక్కడ ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయవద్దని మున్సి పల్ కమిషనర్ గతంలోనే ఎల్ఆర్ . నెంబర్ జి1/1212/2026 ద్వారా సబ్ రిజిస్ట్రార్‌కు స్పష్టమైన నిషేధ ఉత్తర్వులు ఇచ్చారని, తెలంగాణ మున్సిపల్ చట్టం2019,





డీటీసీపీ నిబంధనల ప్రకారమే లేఅవుట్ ప్రక్రియ జరగాలని కోరుట్ల ఆర్డీఓ కూడా ఆదేశించారన్నారు. కమిషనర్ స్పష్టమైన నిషేధ ఉత్తర్వులు ఉన్నప్పటికీ, సబ్ రిజిస్ట్రార్ నిబంధనలు ఉల్లంఘిస్తూ 260 చదరపు గజాల ప్లాట్‌ను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడంపై కౌన్సిలర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అనుమతులు లేని లేఅవుట్లలో ప్లాట్లు కొంటే భవిష్యత్తులో గృహ నిర్మాణ అనుమతులు రాక కొనుగోలు దారులు తీవ్ర ఇబ్బందులు పడతారని, ఎల్ఆర్ఎస్ కోసం అదనపు ఆర్థిక భారం పడుతుందని కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం ఉండాల్సిన మౌలిక సదుపాయాలలో 10 ఓపెన్ స్పేస్, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ దీపాల వసతులను తనిఖీ చేయాలని, లేనిపక్షంలో 14 ప్రోరేటా చార్జీలు వసూలు చేయాలని స్పష్టం చేశారు. ఈ అక్రమాల వల్ల మున్సిపాలిటీకి లక్షలాది రూపాయల ఆదాయ నష్టం వాటిల్లు తోందని, తక్షణమే బకాయిలు వసూలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సర్వే నెంబర్1490 యొక్క భూమి చెరువు కాలువ ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ పరిధిలోకి వస్తుందని కౌన్సిలర్లు హెచ్చరించారు. వర్షాకాలంలో ఈ కాలువ ప్రవాహం వల్ల ఇప్పటికే 9, 10, 11 వార్డుల ప్రజల ఇళ్లలోకి వరద నీరు చేరి తీవ్ర నష్టం జరుగుతోందని గుర్తుచేశారు. లాభాల కోసం కాలువపై తక్కువ నాణ్యతతో ప్రమాదకర మైన స్లాబ్ నిర్మించి, కొనుగోలు దారులను తప్పుదోవ పట్టిస్తూ ప్లాట్లు అమ్ముతున్నారని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. ప్రభుత్వ జీఓలు 131, 135 ప్రకారం వసూలు చేయాల్సిన లేఅవుట్ అభివృద్ధి రుసుములు, బెటర్మెంట్ చార్జీల పట్టికను అధికారికంగా విడుదల చేయాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. కోరుట్ల పట్టణాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయాలని, అక్రమాలకు పాల్పడిన అధికారులపై, వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రయోజనాల పట్ల ప్రజా ప్రతినిధులు, 11వ వార్డు కౌన్సిలర్, కోరుట్ల బీజేపీ పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ, బీజేపీ కౌన్సిలర్లు ఇందూరి తిరుమలవాసు, గూగులోత్ శ్రీకాంత్, ఇతర కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్‌కు తెలిపారు.

కోరుట్ల వార్త



తాగునీటి సరఫరాకు ప్రత్యేక దృష్టి

నీటిని, కరెంటును పొదుపుగా వాడాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



ఎల్ఈవో ప్రభావంతో ఈ ఏడు కోరుట్ల పట్టణంలో వర్షాలు తక్కువగా కురుసాయని నీటిని, కరెంటును పొదుపుగా వాడాలని మున్సి పల్ చైర్మన్ తిరుమల వసంతగంగాధర్ అన్నారు. కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయం సమావేశ మందిరంలో మున్సి పల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో పొందుపరచిన 6అంశాలో 5 అంశాలను మాత్రమే కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే వేసవికాలం దృష్ట్యా అన్ని వార్డులలో ప్రజలకు నీటి సరఫర చేయు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రాబోయే బతుకమ్మ, దసరా పండగలకు పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని మున్సి పల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సి పల్ కమిషనర్ వి. రాఘవేంద్ర, వైస్ చైర్ పర్సన్ మహమ్మద్ షాహిద్, గౌరవ కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, డిప్యూటీ డీఈఈ, మేనేజర్, టీపీవో , ఏఈ , జేఏఓ, ఆర్ఓ, ఎస్ఐ, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాత్రికేయులపై దాడులకు పాల్పడితే సహించేది లేదు

కోరుట్ల, ప్రభాతవార్త :

పాత్రికేయుల విధులకు ఆటంకం కలిగిస్తూ, వారిపై దాడులకు పాల్పడితే సహించేది లేదని కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్ అన్నారు. సిరిసిల్ల జిల్లాలో ఏక్ ధమ్ న్యూస్ పత్రిక ఎడిటర్ శేఖర్, పాత్రికేయుడు సంపత్‌ల పట్ల పోలీసు అధికారులు అనుచితంగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ శనివారం కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్డీవో జీవాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముక్కెర చంద్రశేఖర్,ఆకుల మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తున్న పాత్రికేయులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. పాత్రికేయుల ఆత్మగౌరవాన్ని కాపాడటంతో పాటు, విధుల నిర్వహణలో వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వ



అధికారులపై ఉందని పేర్కొన్నారు. సిరిసిల్ల,గంభీరావ్ పేటలో పాత్రికేయుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన పోలీసు అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పోతుగంటి వెంకటేశ్వర్లు, సామల్ల శ్రీనివాస్, నారాయణ, రాజేందర్, వేముల పరంధామ్, దావేరి శ్రీనివాస్, మిట్టపల్లి రమణ, గజం శంకర్, బోగ నవీన్, అల్లె సతీష్ సాయి, రాకేష్, లక్ష్మణ్, నర్సయ్య, గంగాధర్, ఆలీ, సంతోష్, విజయ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ఐ తైక్వాండో పోటీల్లో కేపీఎస్ విద్యార్థినుల సత్తా

ఇద్దరికి బంగారు పతకాలు, మరొకరికి కాంస్య పతకం



కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త : ఎస్‌జీఎఫ్ఐ తైక్వాండో పోటీల్లో కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. జిల్లా స్థాయి పోటీల్లో ఇద్దరు విద్యార్థినులు బంగారు పతకాలు సాధించగా, రాష్ట్రస్థాయి పోటీల్లో మరో విద్యార్థిని కాంస్య పతకం కైవసం చేసుకుని పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ నెల 10వ తేదీన జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన యునైటెడ్ కరీంనగర్ జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ఐ తైక్వాండో సెలక్షన్స్ కమ్ ఛాంపియన్‌షిప్‌లో అండర్ 14 బాలికల విభాగంలో అండర్26 కిలోలు, అండర్28 కిలోల వెయిట్ కేటగిరీల్లో జరిగిన ఫైటింగ్ పోటీల్లో కేపీఎస్ విద్యార్థినులు సుతారి శాన్విత, అయేషా మరియం ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. వికారాబాద్ జిల్లా పరిగి మండల కేంద్రంలో ఈ నెల 12, 13, 14 తేదీల్లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్రస్థాయి తైక్వాండో సెలక్షన్స్ కమ్ ఛాంపియన్‌షిప్‌లో కేపీఎస్ విద్యార్థిని పోగుల అమిత్యా అండర్17 బాలికల విభాగంలో అండర్52 కిలోల వెయిట్ కేటగిరీ ఫైటింగ్ పోటీల్లో పాల్గొని కాంస్య పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా ఎస్‌జీఎఫ్ఐ కార్యదర్శి ఎండీ కాజా చేతుల మీదుగా ఆమె పతకాన్ని అందుకుంది. ఈ విజయాలపై కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థినులు క్రీడల్లో సాధించిన విజయాలు పాఠశాలకు, కోరుట్ల పట్టణానికి గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థినులను కేపీఎస్ తైక్వాండో మాస్టర్ నవనంది రమేష్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

మన్నెగూడెంలో మహిళలకు దండియా, ఉత్తమ వేషధారణ పోటీలు

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని మన్నె గూడెం గ్రామంలో శ్రీ గణేష్ దుర్గా మండలి ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న దుర్గాదేవి శరన్నవ రాత్రోత్స వాల్లో భాగంగా శుక్రవారం రాత్రి మహిళలు, చిన్నారులకు దండియా, ఉత్తమ వేషధారణ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామానికి చెందిన మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. పోటీలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ముందుగా న్యాయనిర్ణేతలను ఎంపిక చేసి, వారి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. దండియా నృత్యాలు, ఆకర్షణీయమైన వేషధారణలతో మహిళలు, చిన్నారులు అందరినీ అలరించారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మహిళల్లో, చిన్నారుల్లో ప్రతిభను వెలికితీయడంతో పాటు సంప్రదాయాలు, సంస్కృతిని ప్రోత్స హిస్తాయని వలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా తేలు రాజేందర్, కట్కం శ్రీనివాస్, అందె అశోక్, తేలు నరేష్, దాసరి పరంధాం, కట్కం రమేష్ వ్యవహరించారు. గ్రామ సర్పంచ్ దుంపాల నివేదిత మనోజ్ రెడ్డి, తొగిటి జగదీశ్వర్, గోనె రవీందర్, వంగరి శ్రీనివాస్, చెక్కరికోట నిరంజన్, నవీన్‌తో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విలేజ్ వాటర్ శానిటేషన్ కమిటీ ఏర్పాటు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని జోగిన్ పల్లి గ్రామంలో శనివారం సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో విలేజ్ వాటర్ శానిటేషన్ కమిటీ 15 మందితో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని మురికి కాలువలు తీయడం, సిల్ట్ ఎత్తివేయడం, చెత్త సేకరణ రోడ్లను ఊడవడం, ప్రతినెల జరగాలని ప్రతిరోజు మంచి నీటి, భగీరథ నీరు సరిగా రానిచో లోకల్ నీరు వదులుటకు మంచినీటి ట్యాంకులను నెలకు మూడుసార్లు శుభ్రపరచడం లీకేజీలను అరికట్టడం నల్లాలకు ఆప్‌ఆన్ బిగించడం, మురికి కాల్వలలో బ్లీచింగ్ సున్నం చల్లడం, ఆయిల్ బాలు వేయడం, మంచినీటి ట్యాంకులలో బ్లీచింగ్ క్లోరినేషన్ చేయడం, సీజనల్ వ్యాధులు అరికట్టుటకు జ్వరం సర్వే హెల్త్ క్యాంపులు నిర్వహించడం, దోమల నివారణ స్ప్రే చేయడం, గడ్డి మందులు చల్లడం, మొదలైన పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. కమిటీ కన్వీనర్ గా కార్యదర్శి ఊట్నూరు గీతారాణి, సభ్యులుగా ఉప సర్పంచ్ ఏల్పుల అంబేద్కర్, వార్డు సభ్యులు సుజాత, శిరీష, రాజ్ కుమార్, రాములు శ్వేత, వివో స్వప్న, పిట్టర్ గంగాధర్ కారోబార్ అంజయ్య, లక్ష్మణ్, మధుసూదన్ , భూమయ్య, రాజం లు నియమితులయ్యారు.

యాసంగిలో రైతులు ఆరు తాడు పంటలు వేసుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త రైతులు యాసాంగిలో వరికి బదులుగా ఆరుతడి పంటలు వేసుకోవాలని రాష్ట్ర విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో వివిధ గ్రామాలకు చెందిన 50 మంది లబ్ధిదారులకు రూ.50,05,800 / విలువ గల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి శనివారం పంపిణీ చేశారుఅనంతరం మండలంలోని పలు గ్రామాల ఇంది రమ్మ కమిటీ సభ్యులు, నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపికపై సమీక్షా సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ విషయంలో ఎక్కడా ఆలస్యం జరగలేదని స్పష్టం చేశారు. గడిచిన రెండేళ్ల పది నెలల కాలంలో లబ్ధిదారులకు చెక్కులు అందించడంలో ఎలాంటి జాప్యం కాకుండా చూశామని తెలిపారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పై ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు బిఆర్ఎస్, బీజేపీ నాయకులు సోషల్ మీడియా వేదికగా కావాలనే అవాస్తవ ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇటువంట ిదుష్ప్రచారాలను ప్రజలెవరూ నమ్మవద్దని ఆయన కోరారు. రైతులు కేవలం వరి పంటకే పరిమితం కాకుండా మక్కజొన్న, నువ్వులు, పల్లీలు, పొద్దు



తిరుగుడు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా దిగుబడితో పాటు బ్రహ్మాండమైన లాభాలు పొందవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ రాముడు, మాజీ ఎంపిపి, గోపగాని సారయ్య గౌడ్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాముడు తిరుపతిరెడ్డి, స్థానిక సర్పంచ్, బంగారు రమేష్ పార్టీ మండల అధ్యక్షుడు ఘాజనవేన సదయ్య మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



ఓటరు జాబితా సవరణ పనులు వేగంగా పూర్తి చేయాలి

అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశం

పెండింగ్ దరఖాస్తులు, నోటీసులపై నిరంతర పర్యవేక్షణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎసఐఆర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఫారం6, ఫారం7, ఫారం8 దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి, పెండింగ్ విచారణలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి తదుపరి చర్యలు సకాలంలో చేపట్టాలన్నారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు ధ్రువీకరణ పత్రాలను సేకరించాలని, అర్హతలను నిర్ధారించే పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. ఓటరు జాబి తాలో తప్పులు, అనర్హుల నమోదు, ద్వంద్వ నమోదులు లేకుండా చూడా లని, దరఖాస్తులకు సంబంధించిన భౌతిక రికార్డులను భద్రపరచాలని తెలిపా రు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదులో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ అసలు విద్యార్హత పత్రాలను తనిఖీ చేయాలని, నకిలీ, తప్పుడు, ద్వంద్వ దరఖాస్తులను నిరోధించాలని స్పష్టం చేశారు.

బతుకమ్మ విగ్రహాల ఆవిష్కరణ...

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త : మండల కేంద్రంతో పాటు రాయపేట గ్రామం లో బతుకమ్మ ఉత్స వాలలో భాగంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శనివారం పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రామారావు శనివారం ఆవిష్కరించారుఅనంతరంఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతీసంప్రదా యాలకు, మహిళల ఆత్మగౌరవానికి ప్రతిరూపం బతుకమ్మ పండుగ. పూలను పూజించే గొప్ప విశిష్టత కలిగిన ఈ పండుగను గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరూ ఐకమ త్యంతో, నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధికి, ప్రజల సంక్షే మానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు... ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎ ీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సదయ్య ఆయా గ్రామాల సర్పం చులు, ప్రజాప్రతినిధులు, గ్రామల నాయకులు, మహిళలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా దాసరి రఘు

మూడోసారి ఏకగ్రీవ ఎన్నిక.. నల్గొండలో ఆరో కౌన్సిల్ సమావేశం

2026-28 కాలానికి ఎన్నిక.. సహకరించిన నేతలకు కృతజ్ఞతలు



గోదావరిఖని , ప్రభాతవార్త: నల్గొండలోని జీఎం గార్డెన్స్‌లో అక్టోబర్ 15, 16 తేదీల్లో నిర్వహించిన ఆరో పీఆర్‌టీయూటీఎస్ కౌన్సిల్ సమావేశంలో 2026-28 కాలానికి జరిగిన ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా మంథని మండలం సూరయ్యపల్లి పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తున్న దాసరి రఘు రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ పదవికి ఆయన మూడోసారి ఎన్నిక కావడం విశేషం.తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు సుంకరి బిక్షం గౌడ్, ప్రధాన కార్యదర్శి భట్టాపురం మధుసూదన్‌రెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గండు కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్‌తోపాటు మంథని మండల అధ్యక్షుడు గాదర్ల కొమురయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి సురేష్‌లకు దాసరి రఘు కృతజ్ఞతలు తెలిపారు.

ఓదెలలో ఎక్స్‌ప్రెస్ రైళ్లు హాల్టింగ్ చేయాలని.

రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యకు వినతి.

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఎన్ఎస్ జి4 కేటగిరి కలగని ఈ మధ్య నూతనంగా ప్రవేశపెట్టిన 07711, 07712 రైళ్ల హాల్టింకు కృషి చేయాలని అలాగే 17035, 17036 అజ్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను రెగ్యులర్ చేసి 18 జనరల్ బోగీలుగా చేయాలని ఓదెల గ్రామ ప్రజలు రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్యకు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రం లోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేతం ఓదెల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి పుణ్యక్షేత్రానికి వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, మండల ప్రజలు హైదరాబాద్, సికింద్రాబాద్, వరంగల్, విజయవాడ, బల్లార్ష, కాచిగూడ ప్రాంతాలకు రైళ్లలో ప్రయాణిస్తుంటారని రాజ్యసభ సభ్యు డు ఆర్ కృష్ణయ్యకు వినతిపత్రం ద్వారా తెలిపారు అలాగే ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆయా రైళ్లకు ఓదెల రైల్వే స్టేషన్ ఎన్ ఎస్ జి4 కేటగిరి కలదని సంబంధిత రైళ్ల హాల్టింగ్ కల్పించాలని కోరారు. ఓదెల రైల్వే స్టేషన్‌కు ఏటా సుమారు రూ.60 లక్షల ఆదాయం వస్తున్న నేపథ్యంలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. 17035, 17036 ఎక్స్‌ప్రెస్ రైళ్లను బల్లార్ష నుంచి కాచిగూడ వరకు పొడిగించాలని, 07711, 07712 రైళ్లను రెగ్యులర్ చేసి జనరల్ బోగీల సంఖ్యను పెంచాలని కోరారు. అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే స్టేషన్‌లో బీఎస్ఎన్ఎల్ టవర్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.రైల్వే అధికారులు స్పందించి భక్తులు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తాటికొండ వెంకటేశ్వర్లు, తాటికొండ కృష్ణమాచారి కోరారు.





ఓదెలలో బతుకమ్మ వేడుకలు.

ఐలవ్ ఓదెల లోగో ఆవిష్కరణ

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ డాక్టర్ కనికిరెడ్డి సతీష్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వ హించారు.ఈ వేడుకలలో పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ, ఆశా కార్యక ర్తలు, మహిళా సంఘాల సీఏలు పాల్గొని బతుకమ్మలను పేర్చి ఆటపా టలతో సందడి చేశారు.అనంతరం మహిళలకు సరదా ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామ పంచాయతీ ఎదుట ఏర్పాటు చేసిన ఖిఐ లవ్ ఓదెలఖి బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి వెంకట లక్ష్మణ్, ఉప సర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్, వార్డు సభ్యులు చింతం విజయ స్వామి, పెండెం లక్ష్మీ ఓదెలు, బుద్దే తిరుమలరవి,తోట ఉమామహేశ్వరి,సిరిగిరి ఎల్లక్కరాజారాం, గొర్ల శ్రీనివాస్,ముద్దసాని కిరణ్, చింతం తిరుపతి,రాచర్ల అశోక్,కొండ్ర లక్ష్మణ్,రాపెల్లి రాజయ్య,దూలం సదానందంతో పాటు అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



ఓదెల మండల బీజేపీ అనుబంధ మోర్చాల అధ్యక్షుల నియామకం

ఓదెల,ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఓదెల మండలంలోని పార్టీ అనుబంధ మోర్చాల అధ్యక్షులను పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి నియమించారు. ఈ మేరకు వివిధ మోర్చాల మండల అధ్యక్షుల పేర్లను ప్రకటించారు.యువజన మోర్చా (బీజేవైఎం) మండల అధ్యక్షుడిగా కొలనూరు గ్రామానికి చెందిన కరెంగుల నవీన్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా కొమిరె గ్రామానికి చెందిన లింగాల గోపాల్‌రెడ్డి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలిగా జీలకుంట గ్రామానికి చెందిన చర్లపల్లి స్వప్న, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడిగా ఇందుర్తి గ్రామానికి చెందిన అంబల శ్రీనివాస్ నియమితులయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్ట నున్న అధ్యక్షులు పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ సిద్ధాంతాలు, ఆశయా లను గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ నాయకులు సూచించారు. ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ నియామకాలపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన అధ్యక్షులు పార్టీ అభివృద్ధికి, ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

సొంత ఖర్చుతో గ్రామపంచాయతీ సిబ్బందికి దసరా కానుకగా దుస్తులు పంపిణీ



జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో శనివారం దసరా పండుగను పురస్కరించుకొని బీజేపీ రాష్ట్ర నాయకులు కంకణాల జ్యోతి బసు తన సొంత ఖర్చుతో పెద్దాపూర్ గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. గ్రామపం చాయతీ సిబ్బంది పట్ల తనకున్న అభిమానంతో, పండుగ వేళ వారి కుటుంబాల్లో సంతోషం నింపాలనే ఉద్దేశంతో జ్యోతిబసు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అల్లాడి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తలారి ముత్తన్న కుటుంబానికి తెలంగాణ గల్ఫ్ సమితి ఆర్థిక భరోసా

రూ.1.20 లక్షల ఆర్థిక సాయం అందజే

మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపూర్ మండలం నడికుడ గ్రామానికి చెందిన తలారి ముత్తన్న (55) ఖతార్‌లో అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి తెలంగాణ గల్ఫ్ సమితి అండగా నిలిచింది. ఖతార్‌లోని తెలుగు సోదరుల సహకారంతో రూ.1.20 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేసింది.ముత్తన్న మృతి విషయం తెలుసుకున్న సమితి ప్రతినిధులు స్పందించి, ఖతార్‌లోని కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించేందుకు కృషి చేశారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించేందుకు తెలుగు వారిని కోరగా, పలువురు స్పందించి విరాళాలు అందించారు.ఈ మేరకు తెలంగాణ గల్ఫ్ సమితి కార్యవర్గ సభ్యుడు, ఎన్నారై, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అందుగుల రాకేష్ యాదవ్ గ్రామ పెద్దల సమక్షంలో బాధిత కుటుంబానికి రూ.లక్షా ఇరవై వేల రూపాయలు శనివారం అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల గల్ఫ్ ఎక్స్‌గ్రేషియా పరిహారం బాధిత కుటుంబానికి అందేలా కృషి చేస్తామని సమితి ప్రతినిధులు తెలిపారు.కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా



నిలిచిన ఖతార్‌లోని తెలుగు సోదరులకు తెలంగాణ గల్ఫ్ సమితి కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో రాఘవపేట సర్పంచ్, బీఆర్ఎస్ మల్లాపూర్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, నడికుడ సర్పంచ్ తూర్పు సమతా రాజేష్, ఎండీ ఆమీన్, భైరి రవికుమార్ యాదవ్, మాధం సాగర్, రాగుల శ్రీనివాస్, మామిడి శంకర్, దేవుడు నారాయణ, రాజకుమార్, తలారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ కార్యదర్శిగా బెధుగం రాజశేఖర్

జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా నియామక పత్రం అందజేత

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా బెధుగం రాజశేఖర్ శనివారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు రాజశేఖర్‌ను శాలువాతో సత్కరించి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.తన నియామకానికి సహకరించిన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందయ్య, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.డి.



రైసుద్దీన్, 11వ వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మాంసం విక్రయాల్లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు వినతి

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలోని మాంసం విక్రయ కేంద్రాల్లో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ పట్టణానికి చెందిన పలువురు శనివారం ఆర్డీవో కార్యాలయంలో మెట్ పల్లి ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు.వెటర్నరీ వైద్యుల అనుమతి లేకుండానే గొర్రెలు, మేకలను వధించి మాంసం విక్రయిస్తున్నారని వారు ఆరోపించారు. అంతేకాకుండా చనిపోయిన గొర్రెలు, మేకల మాంసాన్ని సైతం వినియోగదారులకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. గొర్రె, మేక మాంసాన్ని పొట్టేలు మాంసంగా చూపిస్తూ అధిక ధరలకు అమ్ముతున్నారని, తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన మాంసం అందించకుండా వినియోగదారులను మోసం చేస్తున్న వారిపై అధికారులు తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని



కోరారు.వినతిపత్రం సమర్పించిన వారిలో బత్తుల మురళి, నీరేటి నరేందర్, మాడవేని సత్తయ్య, సయ్యద్ బాబా, గురుడు గంగాధర్, ముంజ సత్యనారాయణ గౌడ్, పొట్ట రాజేందర్, సంగర్తి నీలకంఠం తదితరులు ఉన్నారు.

అనారోగ్యంతో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త

:మెట్‌పల్లి పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన సెంట్రింగ్ కార్మికుడు జంగం విజయ్ అనారోగ్యంతో ఈనెల 16న అకాల మరణం చెందారు.కాగా ఆయన కుటుంబానికి మెట్‌పల్లి సెంట్రింగ్ సంఘం అండగా నిలిచింది. సంఘం తరఫున రూ.15 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గద్దల బాలరాజు మాట్లాడుతూ, కార్మికుల తరఫున బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షుడు సోమిడి కుమార్, బెదిగమ్ సాయన్న, మద్దెల నితిన్, ఎర్రవెల్లి రవి, సోమిడి శేఖర్, కోలా విక్రమ్, పొట్ట మోహన్, సోమిడి



రవి, అక్కవత్తుల నరేష్, కోల ప్రశాంత్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

దుర్గాదేవి సేవాసమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

ఇబ్రహీంపట్నం ప్రభాతవార్త

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం రోజున దుర్గాదేవి అమ్మవారు సరస్వతి అమ్మవారి రూపంలో దర్శనమిచ్చారు. తదనంతరం గ్రామం ప్రజలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యపేట నవీన్ కుమార్, జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంతి మోహన్ రెడ్డి, సర్పంచ్ బద్దం గోపి, ఉప సర్పంచ్ రమేష్, విడిసి అధ్యక్షులు శంకర్ సేవా సమితి అధ్యక్షులు గూడ రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు



రాజిరెడ్డి, ధనుంజయ్, రాము, రవీందర్, రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు



మెట్‌పల్లిలో ధనలక్ష్మి మిల్క్ ఏజెన్సీ ప్రారంభం



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని చైతన్య నగర్‌లో కరీంనగర్ డెయిరీకి చెందిన ధనలక్షి మిల్క్ ఏజెన్సీని శనివారం మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కరీంనగర్ డెయిరీ చైర్మన్ చెల్మెడ రాజేశ్వర్ రావులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ప్రజలలో కరీంనగర్ డెయిరీ కి నాణ్యతలో అపార నమ్మకమని మున్సిపల్ చైర్మన్ లింబాద్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ డెయిరీ మార్కెటింగ్ అధికారులు రాజశేఖర్ రెడ్డి, విష్ణు, మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు, లింగ రాజేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, , పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శిగా నర్సింగారావు

మల్లాపూర్ ప్రభాతవార్త:



పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శిగా గురిగే బిళ్ళ నర్సింగారావును ఏకగ్రీవంగా శుక్రవారం రోజున ఎన్నుకున్నట్లు తెలిపారు.పిఆర్టియుజిల్లా అధ్యక్షులు ఎల్లా అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయునిగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన నర్సింగారావు సేవలుపి ఆర్టియు రాష్ట్ర కార్యవర్గానికి ఎంతో అవసరమని ఆయన ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఇట్టి ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నా రేగుంట పాఠశాల తో పాటు సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని నర్సింగరావు అన్నారు.

ఎల్ నినో దృష్ట్యా నీటిని పొదుపుగా వాడాలి



మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

ఎల్ నినో ప్రభావం వల్ల రాబోవు రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు నీటిని పొదుపుగా వాడాలని సర్పంచ్ చిట్యాల రాజారామ్ అన్నారు.మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో గ్రామ పంచాయతి ఆధ్వర్యంలో సామూహిక బోర్ వెల్ లు ఉన్న ప్రాంతాలకు వెళ్ళి నీటి ని పొదుపుగా ఉపయోగించుకోవాలని శనివారం అవగాహన కల్పించారు.అలాగే ఎల్ నినో ప్రభావం వల్ల దేశంలో సాధారణ కంటే తక్కువ వర్షపాతం,సగటు ఎండల ప్రభావం ఎక్కువ గా ఉండే పరిస్థితి నెలకొంటుందని, ప్రజలు విద్యుత్,నీటిని పొదుపుగా వాడాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కసాడి తిరుపతి, పంచాయతీ కార్యదర్శి మహేష్,వార్డు సభ్యులు నేరెళ్ల కార్తీక్, ఉమ్మడి సుధాకర్,దేశవేన సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

హనుమంత వాహనంపై ఊరేగిన శ్రీవారు

ఇబ్రహీంపట్నం ప్రభాతవార్త



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శనివారం రోజున శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు హనుమంత వాహనంపై విహరించారు. భక్తులు స్వామి వారికి మంగళ హారతులతో స్వాగతం పలికి హారతి సంతపించి భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

అమ్మవారికి ఐదున్నర లక్షల కరెన్సీ గజమాల

తంగళ్ళపల్లి మార్కెట్ ఏరియాలో అంగరంగ వైభవంగా మహాలక్ష్మి అవతారం.



.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ ఏరియాలో పరమేశ్వరి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఐదవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి.7వ రోజు శ్రీ దుర్గాభవాని అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అమ్మవారికి ఐదున్నర లక్షల రూపాయల కరెన్సీ నోట్లతో గజమాల కాయిన్స్ తో ప్రత్యేక ఆభరణాలు అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం సువాసినులచే కుంకుమ పూజలు, అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పరమేశ్వరి ఉత్సవ సమితి సభ్యులు,భక్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్సైని సస్పెండ్ చేయాలి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:నిజాలను నిర్భయంగా సమాజం ముందుంచే విలేకరులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్సైని తక్షణమే సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్ (టీఆర్ఎస్) జిల్లా అధ్యక్షురాలు సంకేపల్లి సుమలత శర్మ డిమాండ్ చేశారు. ఖిఏక్దం న్యూస్ఖి విలేకరులు వార్తలు ప్రసారం చేశారన్న కక్షతో పోలీసులు అక్రమ కేసులు బనాయించి, వారిని చిత్రహింసలకు గురిచేయడం తీవ్ర దుర్మార్గమని ఆమె మండిపడ్డారు.జర్నలిస్టులపై అమానుషంగా వ్యవహరించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద వివిధ ప్రజా, జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు.జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపైనే ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు శైలజ, రాకేష్, భాస్కర్, నవీన్, జావీద్, మల్లేశంలతో పాటు వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్కాముల చరిత్ర గత బిఆర్ఎస్ ప్రభుత్వంది కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: గత పది సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వంలో స్కాములు చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుర దేవరాజ అన్నారు . శనివారం ప్రెస్ క్లబ్లో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుర దేవరాజు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా ఎలినో ప్రభావం వచ్చినప్పుడు ఎలాంటి చర్యలు చేపట్టలేక పంటలు ఎండిపోవడంతో 1348 రైతులు చనిపోయారని గుర్తు చేశారు. నేడు ఎలినో ప్రభావంతో రైతులకు ఆర్థిక ఇబ్బందులు కలగకుండా ముందస్తుగానే ప్రత్యామ్నాయ పంటలకు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజల సొమ్మును దోచుకుని 10 సంవత్సరాలలో ఫామ్ హౌస్ లను అభివృద్ధి చేశారు కానీ ప్రజల సమస్యల పరిష్కరించలేదన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టులో కోట్ల స్కాం జరిగిందన్నారు .బి ఆర్ ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి పొందడానికి చిల్లరగా మాట్లాడుతూ రైతులను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. ప్రజా ప్రభుత్వం లో రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర తో పాటు 500 రూపాయలు బోనస్ రైతు ఇస్తూ రైతు పండించిన ప్రతి గింజ కొంటుందని



ప్రధానమంత్రి అన్న యోజన పోస్టర్లు ఆవిష్కరించిన రేషన్ డీలర్లు..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండల రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత రేషన్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అంత్యోదయ కుటుంబాలకు నెలకు 35 కిలోలు, ప్రాధాన్యత కుటుంబాలకు వ్యక్తికి 5 కిలోల చొప్పున ఉచిత రేషన్ అందిస్తున్నట్లు తెలిపారు.రేషన్ పై ఏవైనా ఫిర్యాదులు,సందేహాల కోసం ఐ వి ఆర్ ఎస్ నంబర్ 14457 కు కాల్ చేయాలని,వాట్సాప్, మేరా రేషన్ యాప్ క్యూర్ కోడ్ ల ద్వారా సమాచారం పొందవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు పొన్నం శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు నలువాల రవీందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జక్కుల పుష్పలత,సిరివేలి ప్రసూన,మార్త భాగ్యలక్ష్మి, సత్యనారాయణ,యాదయ్య,తోస దివ్య,శ్యామ్, కోడం శ్రీధర్,సతీష్ రావు,రవి,నరసయ్య,రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలిగా కరెడ్ల సునం



ముస్తాబాద్ ప్రభాత వార్త:

కోడ్ గ్రామానికి చెందిన కరేడ్ల సునందను శనివారం ముస్తాబాద్ మండల మహిళా మొర్చా అధ్యక్షురాలిగా నీ యమించినట్లు బిజెపి మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి తెలిపారు.అనంతరం పార్టీ కార్యాలయంలో ఆమెను సన్మానించారు.ఈ కార్యక్రమములో భాజాపా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు బత్తిని సాయి గౌడ్,ప్రధాన కార్యదర్శి కరికె నవీన్ కుమార్,సీనియర్ నాయకులు మేకల మల్లేశం,దేశెట్టి శ్రీనివాస్,బత్తిని స్వామి,కొలనూరు ముత్తవ్వ,మామిడి హరీష్,మండల ఉపాధ్యక్షులు కూనబోయిన బాలరాజు,చింతలపల్లి తిరుపతిరెడ్డి,దూది సుధీర్ రెడ్డి,కార్యదర్శులు లంకోజు చంద్రం,ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి,బొల్లం రామ్ సాగర్,కోశాధికారి పిల్లి గోపాల్,మహిళా మోర్చా అధ్యక్షురాలు మారవేణి దివ్య రాజు,ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొమ్ము హరికృష్ణ,యువ మోర్చా అధ్యక్షుడు మంత్రి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బతుకమ్మ సంబురాలు శనివారం వైభవంగా నిర్వహించారు. జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో. సమీకృత కార్యాలయాల సముదాయంలో మహిళా ఉద్యోగులు, సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను సిద్ధం చేశారు.!! ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై బతుకమ్మ పాటలకు మహిళా అధికారులు, సిబ్బందితో కలిసి ఆడిపాడారు. వివిధ శాఖల ఆద్వర్యంలో బతుకమ్మలు తీర్చిదిద్దారు. మొదటి బహుమతి జిల్లా వ్యవసాయ శాఖకు, రెండో బహుమతి రెవెన్యూ శాఖకు, మూడో బహుమతి శాఖకు ఎం పీ పీ ఎస్ తంగళ్లపల్లి కి వచ్చింది. ఈ సందర్భంగా విజేతరకు జిల్లా కలెక్టర్ బహుమతులు అందజేసి.. అభినందించారుజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ వేములవాడలో సద్దుల బతుకమ్మ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించామని, ఆదివారం సిరిసిల్లలో సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నామని వివరించారు. సిబ్బంది ఉత్సాహంగా బతుకమ్మను అందంగా తీర్చిదిద్ది ఆడి పాడారని కొనియాడారు. . ముందస్తుగా అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, వేములవాడ ఆర్డీవో కే ఎస్ బీ కుమారి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, వివిధ శాఖల జిల్లా అధికారులు అఫ్జల్ బేగం, సౌజన్య, ఏంజెలా ఆల్ఫ్రెడ్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త



ఏఎంసీ వైస్ చైర్మన్ నంది కిషన్‌కు ఘన సన్మానం

.ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 17,ప్రభాత వార్త

మున్నూరు కాపు సామాజిక వర్గ నాయకుడు నంది కిషన్ బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మున్నూరు కాపు పటేల్స్ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు నంది కిషన్‌కు శుభాకాంక్షలు తెలిపి, శాలువాలతో సత్కరించారు. నూతనంగా వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయనకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పటేల్స్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాల పంపిణీ



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

బతుకమ్మ,దసరా పండుగలను పురస్కరించుకుని జంగంరెడ్డిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బందికి సర్పంచ్ సునీత నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.అలాగే గ్రామంలో పారిశుధ్య పనుల నిర్వహణ కోసం అవసరమైన శానిటేషన్ సామగ్రిని అందజేశారు.పండుగల వేళ గ్రామపంచాయతీ సిబ్బందిని గుర్తించి నూతన వస్త్రాలు,పారిశుధ్య సామగ్రిని అందజేయడంపై సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.గ్రామంలో పారిశుధ్య నిర్వహణ,ప్రజలకు అవసరమైన సేవలు అందించడం,అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో పంచాయతీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తారని సర్పంచ్ సునీత పేర్కొన్నారు.గ్రామాభివృద్ధి కోసం సిబ్బంది అందిస్తున్న సేవలను గుర్తిస్తూ వారికి ప్రోత్సాహం అందించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు మాజీ సర్పంచ్ విరాళం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలోని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు మాజీ సర్పంచ్ గొడిశెల జితేందర్ గౌడ్ తన వంతు సహకారంగా రూ.5 వేల నూట పదహారు రూపాయలను ఉత్సవ కమిటీ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు సహకరించిన జితేందర్ గౌడ్‌కు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

లక్ష్మీపూర్ లో నాటు బాంబు కలకలం

..గేదెకు తీవ్ర గాయాలు..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో నాటు బాంబు పేలుడు కలకలం రేపింది.గ్రామానికి చెందిన లింగంపల్లి కనకయ్యకు చెందిన గేదె మంగకుంటలో పశుగ్రాసం మేస్తుండగా నాటు బాంబు పేలింది. ఈ ప్రమాదంలో గేదెకు తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న ఎస్సై అశోక్ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



వాకర్స్ సంక్షేమానికి కట్టుబడి ఉన్నా

రోజు వాకింగ్ తో మెరుగైన ఆరోగ్యం...

దరూర్ క్యాంప్ గ్రౌండ్‌లో అవసరమైన వసతుల కల్పనకు కృషి

జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల దరూర్ క్యాంప్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని వాకర్స్ సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తూ ఉంటానని అన్నారు. ఎస్ కే ఎన్ ఆర్ వివేకానంద మినీ స్టేడియం, దరూర్ క్యాంప్ గ్రౌండ్‌లో వాకర్స్‌కు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తున్నానని తెలిపారు. వాకర్స్ సౌలభ్యం కోసం ఇప్పటికే ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, జగిత్యాల పట్టణంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం తరఫున నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.ప్రభుత్వంతో సమన్వయంతో పనిచేస్తూ జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొందరు రాజకీయ నాయకులు కావాలనే తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, తన జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. జగిత్యాల ప్రజలు తన పనితీరును గుర్తించి రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపించారని తెలిపారు. ప్రజల సహకారంతో పట్టణ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని అన్నారు.జగిత్యాల మెడికల్ కాలేజీ చుట్టూ రహదారుల అభివృద్ధి చేపట్టడం ద్వారా పట్టణం మరింత సుందరంగా మారుతుందని తెలిపారు. రామాలయం నుంచి కశ్మీర్ రోడ్డు వరకు రూ.1 కోటి నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో ఎన్నో సాధించ గలమని, ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. వాకింగ్‌తో ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.రామాలయం ట్రాక్ అభివృద్ధికి కూడా తనవంతుగా కృషి చేస్తానని, మొదటగా వాకర్స్‌కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాక్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు కౌన్సిలర్ ప్రశాంత్ రావు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సయ్యా వాకర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు గాడి పెళ్లి చంద్రశేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి దేవనపల్లి సత్యనారాయణ ఉపాధ్యక్షులు విటల్ కోశాధికారి రాణా ప్రతాప్ సంయుక్త కార్యదర్శి గుగులోత్ రాజేష్ తుమ్మనపల్లి రమేష్ ప్రచార కార్యదర్శి సల్ల లక్ష్మణ్ కార్యవర్గ సభ్యులు,మాజీ అధ్యక్షులు వెంకటేశ్వర రావు,సర్పంచ్ సురేందర్, రంగు రాజయ్య,నాయకులు,వాకర్స్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

బతుకమ్మ నిమజ్జన ఘాట్లను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్



జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.. జగిత్యాల పట్టణంలో బతుకమ్మ నిమజ్జనాన్ని పురస్కరించుకొని వివిధ నిమజ్జన ఘాట్ల వద్ద చేపడుతున్న ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్‌తో కలిసి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, బతుకమ్మ నిమజ్జనానికి వచ్చే మహిళలు, భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేపడుతున్నట్లు తెలిపారు. నిమజ్జన ఘాట్ల వద్ద పారిశుధ్యం, లైటింగ్‌తో పాటు ప్రజల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు.ధరూర్ వాగు ఘాట్లలో బతుకమ్మ నిమజ్జనం చేసుకోవాలన్నారు. జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ప్రత్యేక కృషితో ధరూర్ వాగులోకి నీటిని విడుదల చేయించడం జరిగిందని చైర్‌పర్సన్ తెలిపారు. అందుకు శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు 6,7,8,9 వ వార్డులకు చెందిన ప్రజలు ధరూర్ వాగు వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన ఘాట్లలో బతుకమ్మ నిమజ్జనం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ప్రజలందరూ అధికారులకు సహకరిస్తూ, సురక్షితంగా బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని కోరారు.ఈ పర్యవేక్షణలో కౌన్సిలర్లు చీటి లక్ష్మీనారాయణ, వేముల శ్రీనివాస్, క్యాదాసు నవీన్, రాగుల ప్రదీప్, వానరాసి మల్లవ్వ తిరుమలయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కిరణ్, రాజేంద్ర ప్రసాద్, ఏఈ కిరణ్‌తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం ఎస్ఐఆర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్ ప్రసూనాంబ, సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఫారం6, ఫారం7, ఫారం8 దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న విచారణలను పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి, తదుపరి చర్యలను సకాలంలో చేపట్టాలని తెలిపారు.ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన ధ్రువీకరణ పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు. ఓటర్ల అర్హతలను నిర్ధారించే సమయంలో సంబంధిత పత్రాలను జాగ్రత్తగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చూడాలని ఆదేశించారు.ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు, అనర్హుల నమోదు, ద్వంద్వ నమోదులు లేకుండా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పరిధిలోని దరఖాస్తులు, ఓటర్ల వివరాలకు సంబంధించిన రికార్డులను భౌతిక పత్రాల రూపంలో సక్రమంగా నిర్వహించి, భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరచాలని సూచించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, దరఖాస్తుదారుల అసలు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను తనిఖీ చేసి అర్హతలను నిర్ధారించాలని సూచించారు. నకిలీ, తప్పుడు, ద్వంద్వ దరఖాస్తులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న ఫారం6, ఫారం7, ఫారం8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నోటీసుల జారీ, విచారణ, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పనులను పూర్తి చేయాలని సూచించారు.ఓటరు జాబితాలో తప్పులు, ద్వంద్వ నమోదులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దరఖాస్తులకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహ రావు, ఏఈఆర్ఓలు, సంబంధిత ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



తల్లి దండ్రులను విస్మరిస్తే జైలుకే..

జగిత్యాల ఆర్డీవో మధు సూదన్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: వయోవృద్ధులైన కన్న తల్లి దండ్రుల పోషణ, సంరక్షణ భాద్యత పిల్లలదేనని విస్మరిస్తే జైలు శిక్ష, జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని, ప్రభుత్వ ఉద్యోగుల యితే వారి వేతనం లో నుంచి ప్రతి నెల రూ. 10 వేలు వారి తల్లి దండ్రుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని జగిత్యాల డివిజన్ ఆర్డీవో, వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి. మధుసూదన్ హెచ్చరించారు. శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయో వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి), సెక్షన్ 4(1), సెక్షన్ 24.ప్రభుత్వ ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ చట్టం.. 2026 కింద నమోదు అయిన కేసుల్లో కొడుకులు, కోడళ్ళు, కూతుర్లు, వారసులను విచారించారు.ధర్మపురి మండల కేంద్రం లోని చాడ కిషన్, గుండి శశికళ, కొడిమ్యాల మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన గాదె మల్లేశం, జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్ కు చెందిన ఎదురుగట్ల లచ్చవ్వ, గొల్లపల్లి మండలం లో తుమ్మూర్ కు చెందిన గాలిపెల్లి మల్లవ్వ,జగిత్యాల పట్టణం కు చెందిన బెజ్జారపు బ్రహ్మయ్యల కొడుకులు, కూతుర్లను, కోడళ్ళను, వారసులను విచారించారు. విచారణ కు హాజరు కానివారికి సైతం చట్టరీత్యా చర్యలకు నోటీసులు జారీ చేశారు ఈ విచారణ ల్లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, చట్టం సెక్షన్ సీనియర్ సహాయకులు రాజ శేఖర్, లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రొసీడింగ్స్ అందజేత..

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీజేపీ కృషి

నియోజకవర్గ ఇంచార్జ్ డా. బోగ శ్రావణి..



బీర్ పూర్ ప్రభాత వార్త. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ బీర్పూర్ మండలంలోని కొల్వాయి, కోమనపల్లి గ్రామాలకు మంజూరైన అభివృద్ధి పనుల ప్రొసీడింగ్ కాపీలను బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డా. బోగ శ్రావణి సంబంధిత సర్పంచులకు అందజేశారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ప్రత్యేక నిధులతో కొల్వాయి గ్రామానికి సీసీ రోడ్డు, కోమనపల్లి గ్రామానికి హైమాస్ లైట్లు మంజూరైనట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా డా. బోగ శ్రావణి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ఎంపీ ధర్మపురి అరవింద్ నిధులు కేటాయించారని చెప్పారు. సీసీ రోడ్డు నిర్మాణంతో ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు, హైమాస్ లైట్ల ఏర్పాటుతో రాత్రివేళల్లో గ్రామాల్లో వెలుగులు నిండి మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న ఎంపీ ధర్మపురి అరవింద్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల అధ్యక్షులు అడెపు నర్సయ్య, జిల్లా కార్యదర్శి పాత రమేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్, శ్రీపతి రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా బుగ్గారం మండలంలో శ్రీ నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. నియోజకవర్గ,మండల ప్రజలంతా సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో విలసిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ అధ్యక్షులు, సర్పంచ్లతో పాటు శ్రీ నవదుర్గ సేవ సమితి ప్రతినిధులు,సభ్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లాలో అక్రమ పేలుడు పదార్థాల పట్టి వేత ఒకరి అరెస్ట్

కరీంనగర్ క్రైమ్,అక్టోబర్ 17:ప్రభాతవార్త)

:కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సైదాపూర్ మండలం సోమారం గ్రామ శివారులో పోలీసులు భారీగా అక్రమ పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు వ్యవసాయ బావి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతంలో ఆకస్మిక దాడి నిర్వహించారు.ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా పేలుడు పదార్థాలను నిల్వ ఉంచి, బావి తవ్వకాలకు ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి రామడుగు మండలం శ్రీరాములపల్లె గ్రామానికి చెందిన వేముల భూమయ్య (45) అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.స్వాధీనం చేసుకున్న వస్తువులుజిలెటిన్ స్టిక్స్: 475డిటోనేటింగ్ వైర్: సుమారు 3,000 మీటర్లు (3 బండిళ్లు)కంప్రెసర్ ట్రాక్టర్లు: 2 (నెంబర్లు: టీ ఎస్ 02 యు సీ 2690, టీజీ 02 టీ 0082)అక్రమంగా తరలిస్తున్న ఈ పేలుడు పదార్థాలతో పాటు కంప్రెసర్ ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం సైదాపూర్ పోలీసులకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాలను నిల్వ ఉంచినా, విక్రయించినా



లేదా ఉపయోగించినా కఠిన చర్యలు తప్పవని ఏ సీ పి సతీష్ హెచ్చరించారు.ఈ దాడుల్లోఎస్సైలు సురేందర్, శ్రీకాంత్ హెడ్ కానిస్టేబుల్,సురేంద్ర కానిస్టేబుళ్లు,శ్రీనివాస్, రాజయ్య, శ్రీనివాస్, సాయిదీప్, విశ్వతేజ లు పాల్గొన్నారు

వైన్స్ లైసెన్సుల అక్రమాలపై విచారణ జరపాలి

- లేకపోతే ఎక్సైజ్ భవన్ ముట్టడిస్తాం: ఖితెలంగాణ జనతా పార్టీఖి

రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ హెచ్చరిక

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

కరీంనగర్ జిల్లాలో వైన్స్ టెండర్ల ద్వారా లైసెన్సులు పొందిన కొందరు వ్యక్తులు వాటిని ఇతరులకు రూ. కోటికి పైగా విక్రయించి తీవ్ర అక్రమాలకు పాల్పడుతున్నారని తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ఆరోపించారు. నిబంధనలను ఉల్లంఘించిన వైన్స్ లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.బెల్ట్ షాపులు, అధిక ధరల దోపిడీ:శనివారం కరీంనగర్‌లో ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ... కోట్ల రూపాయలకు వైన్స్ లైసెన్సులు కొనుగోలు చేసిన వ్యక్తులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వైన్స్ షాపులను నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. జిల్లా వ్యాప్తంగా అనధికారికంగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి, మద్యం విక్రయాల్లో భారీగా అధిక ధరలు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఎక్సైజ్ అధికారుల నిరక్ష ్య్ల:లైసెన్సుల పేరుతో లక్షలాది రూపాయల అక్రమ లావాదేవీలు జరుగుతున్నాయని ఫిర్యాదులు చేసినా ఎక్సైజ్ అధికారులు



క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టకపోవడం శోచనీయమన్నారు. అధికారుల నిరక్ష ్య్ల వల్లే వైన్స్ షాపుల నిర్వాహకులు యథేచ్ఛగా అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు.నిబంధనల ఉల్లంఘనలు నిజమని తేలితే సంబంధిత వైన్స్ లైసెన్సులను వెంటనే రద్దు చేయాలన్నారు నిబంధనల ప్రకారం వారి డిపాజిట్లను జప్తు చేయడంతో పాటు బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షి ంచాలని పేర్కొన్నారు ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రజా ప్రయోజనాలను కాపాడటంలో నిరక్ష ్య్ల వీడి తక్షణమే చర్యలు తీసుకోకపోతే, తెలంగాణ జనతా పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా ఎక్సైజ్ భవన్‌ను ముట్టడిస్తామని కుతాడి శివరాజ్ హెచ్చరించారు.

ఎస్ ఐ ఆర్ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

.ఫారం6, ఫారం7, ఫారం8 దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిశీలించాలి.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల్లో అసలు ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి.

..జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

.కరీంనగర్, ప్రభాతవార్త :

,ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఖీఖి) ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం ఎస్ఐఆర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ చిత్రామిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఫారం6, ఫారం7, ఫారం8 దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న విచారణలను పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి, తదుపరి చర్యలను సకాలంలో చేపట్టాలని తెలిపారు.ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, బూత్ స్థాయి అధికారులు



(బీఎల్ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన ధ్రువీకరణ పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు. ఓటర్ల అర్హతలను నిర్ధారించే సమయంలో సంబంధిత పత్రాలను జాగ్రత్తగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చూడాలని ఆదేశించారు.ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు, అనర్హుల నమోదు, ద్వంద్వ నమోదులు లేకుండా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పరిధిలోని దరఖాస్తులు, ఓటర్ల వివరాలకు సంబంధించిన రికార్డులను భౌతిక పత్రాల రూపంలో సక్రమంగా నిర్వహించి, భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరచాలని సూచించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, దరఖాస్తుదారుల అసలు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను తనిఖీ చేసి అర్హతలను నిర్ధారించాలని సూచించారు.నకిలీ, తప్పుడు, ద్వంద్వ దరఖాస్తులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

సీసీఆర్‌బీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని నగర నేర వివరాల నమోదు విభాగం (సీసీఆర్‌బీ) కార్యాలయాన్ని శనివారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ విభాగాల వారీగా దస్త్రాలను, సిబ్బంది పనితీరును ఆయన సమగ్రంగా పరిశీలించారు.ఈ తనిఖీలో భాగంగా నేర వివరాల నిర్వహణ, బకాయి ఉన్న కేసుల సమాచారం, నేరస్తుల దత్తాంశం, అలాగే నేర, నేరస్థుల అన్వేషణ వ్యవస్థ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేసే విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.దస్త్రాలన్నింటినీ పక్కాగా, డిజిటల్ పద్ధతిలో భద్రపరచాలని సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేశారు. నేర విచారణలో దర్యాప్తు అధికారులకు త్వరితగతిన సమాచారం అందించడంలో ఈ విభాగం పాత్ర అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎలాంటి నిరక్ష్యానికి తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సహాయ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ జి, తనిఖీ అధికారి (ఇన్‌స్పెక్టర్) శశిధర్ రెడ్డి, ఉప తనిఖీ అధికారి (ఎస్సై) నరేష్ ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

కరెన్సీ నోట్లతో కాళరాత్రిదేవి అవతారం.

7వ రోజు మహాశక్తి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

.ప్రత్యేక పూజలు నిర్వహించిన కరీంనగర్ మహిళా కార్పొరేటర్లు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి బండి సంజయ్.

భక్తులతో కిటకిటలాడిన మహాశక్తి ఆలయం.



కరీంనగర్, ప్రభాతవార్త

:దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7వ రోజు శనివారం శ్రీ మహాశక్తి ఆలయంలో శ్రీ మహాలక్ష్మి ్మ దేవి (కాళరాత్రి) అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కరెన్సీతో నిజ పాద దర్శన రూపంలో ప్రత్యేకంగా అలంకరించిన శ్రీ మహాలక్ష్మి ్మ దేవిని చూసిన భక్తులు పరవశించిపోయారు. వేలాది మంది భక్తుల రాకతో మహాశక్తి ఆలయం కిటకిటలాడుతోంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు పూజలు నిర్వహించడంతోపాలు అమ్మవారి సేవలో తరించారు. ఆలయానికి వచ్చిన భక్తులను కలుసుకుంటూ వారితో ముచ్చటించారు. సాయంత్రం 6 గంటలకు శ్రీ లక్ష్మీ ్మ సాహస్ర పారాయణం విన్పించారు. అనంతరం బ్రహ్మశ్రీ గరైపల్లి మహేశ్వర శర్మ పండితులు"శ్రీ భాగవత వైభవం" వివరిస్తూ ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. మహాశక్తి ఆలయంలో దాండియా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు భక్తులు తరలివచ్చారు.కాళరాత్రి దేవి ఆరాధన కేవలం ఆచారాలకు పరిమితం కాదు. మనలోని భయం, అహంకారం, చెడు ఆలోచనలను జయించి సత్యం, ధర్మం, న్యాయం వైపు నడవాలని ఈ అవతారం గుర్తుచేస్తుంది. కష్టాలను చూసి వెనుకడుగు వేయకుండా ధైర్యంగా ముందుకు సాగాలనే స్ఫూర్తిని అందిస్తుంది. చీకటిని తొలగించి వెలుగును నింపే శక్తిగా, భయాన్ని తొలగించి అభయమిచ్చే తల్లిగా కాళరాత్రి దేవి భక్తుల పూజలందుకోవడం విశేషం.

సద్దుల బతుకమ్మకు సర్వం సిద్ధం.



కరీంనగర్,ప్రభాతవార్త :

తెలంగాణ సంస్కృతిని చాటే సద్దుల బతుకమ్మను నగర ప్రజలు ప్రశాంత వాతావరణంలో కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ద్వారా జరుగబోయే సద్దుల బతుకమ్మ వేడుకలకు సర్వం సిద్ధం చేశామని తెలిపారు. కరీంనగర్ లో శనివారం నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, పలువురు కార్పొరేటర్లతో కలిసి కొత్తపల్లి, నిమజ్జనం ఘట్లను సందర్శించి... ఏర్పాట్లను తనిఖీ చేసి పరిశీలించారు. నగరపాలక సంస్థ 3 కోట్ల నిధులను కేటాయించి మొత్తం 28 పాయింట్లలో భారీ ఏర్పాట్లతో పటిష్టమైన వసతి సౌకర్యాలు కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... నగర ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా నగరపాలక సంస్థ ద్వారా సద్దుల బతుకమ్మ కు ఘనంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. మొత్తం 28 పాయింట్లను ఏర్పాటు చేసి కావల్సిన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి పాయింట్ వద్ద నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బందికి విధులు కేటాయించామని... సద్దుల బతుకమ్మ వేడుకలో ప్రజలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీస్కోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పాయింట్ వద్ద భారికేడింగ్ తో పాటు గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేశామని తెలిపారు. వచ్చే భక్తుల కోసం తాగు నీటి వసతి, చక్కటి లైటింగ్, సౌండ్ సిస్టమ్, ప్రతి ప్రదేశంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేయడం జరుగుతుందని తెలిపారు.నగర ప్రజలందరూ సద్దుల బతుకమ్మను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని మేయర్ పిలుపునిచ్చారు. కరీంనగర్ నగర ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, పలువురు కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

రైతులను విస్మరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి బిఆర్ఎస్ గతే...
బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు సంఘు నరేష్ హెచ్చరిక

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త

:రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ కోతలు, సాగునీటి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బిజెవైఎం జిల్లా అధ్యక్షులు సంఘు నరేష్ డిమాండ్ చేశారు. బిజెపి హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పెద్దపాపయ్యపల్లి రోడ్డులోని విశేష ఫంక్షన్ హాల్‌లో శనివారం రైతు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘు నరేష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... పంటలు సాగు చేసుకునే కీలక సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా లేకపోవడం, సాగునీరు అందకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు దేశానికి వెన్నెముక అని చెప్పడమే కాకుండా, వారి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని హితవు పలికారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించాలని, సాగునీటి వనరులను సమర్థవంతంగా వినియోగించి రైతులకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం



నెరవేర్చాలని, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. రైతులను విస్మరించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే.. నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. రైతుల ప్రయోజనాల కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. రైతుల పక్షాన ఈ నెల 23వ తేదీన కరీంనగర్ కలెక్టరేట్ వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమంలో రైతులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, ప్రధాన కార్యదర్శి తిప్పభక్తిని రాజు, గంట సంపత్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చేతికొచ్చిన పంటను కాపాడండి

తక్షణమే సాగునీరు, విద్యుత్ అందించాలి
ఎడవెల్లి కొండల్ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఆరుగాలం శ్రమించి, విత్తనాలు, ఎరువులు, కూలీల కోసం భారీగా అప్పులు చేసి సాగు చేసిన రైతులు.. ఇప్పుడు పంట చేతికొచ్చే కీలక దశలో (చివరి తడులకు) సాగునీరు, విద్యుత్ కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హుజూరాబాద్ సింగిల్ విండో అధ్యక్షుడు ఎడవెల్లి కొండల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ఎండీలో 15 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నా అధికారులు ఎందుకు విడుదల చేయడం లేదని ఆయన ప్రశ్నించారు.



ఒకపక్క నీరు రాక, మరోపక్క కరెంట్ కోతలతో మోటార్లు నడవక కళ్లముందే పొలాలు ఎండిపోతుంటే రైతుల పెట్టుబడులన్నీ బూడిదలో పోసిన పన్నీరే అవుతున్నాయని వాపోయారు. రైతు దెబ్బతింటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థే చిన్నాభిన్నం అవుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, అధికారులను క్షేత్రస్థాయికి పంపి, పంట ఎండిపోకుండా తక్షణమే సాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా చేసి అన్నదాతలను ఆదుకోవాలని దండం పెట్టి ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

ప్రయాణికులపై టోల్ వడ్డన తగదు

పెంచిన ఆర్టీసీ చార్జీలను తగ్గించాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ కరీంనగర్ మార్గంలో ప్రయాణించే ఆర్టీసీ ప్రయాణికులపై మోపిన చార్జీల భారాన్ని తక్షణమే తగ్గించాలని సిపిఎం హుజురాబాద్ మండల కార్యదర్శి కొప్పుల శంకర్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ .. సొంత వాహనాలు లేని సామాన్య, మధ్య తరగతి ప్రజలే ఎక్కువగా ప్రజా రవాణా వ్యవస్థపై ఆధారపడతారని, వారికి సరసమైన ధరల్లో ప్రయాణ సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతుండటంతో సామాన్యుల బతుకు దినదిన గండంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై కొత్తగట్టు వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన టోల్ గేట్ ట్యాక్స్ నెపంతో.. ఆ భారాన్ని సైతం



ఆర్టీసీ ప్రయాణికులపై వేయడం తీవ్ర అభ్యంతరకరమని ఆయన మండిపడ్డారు. ఆ టోల్ గేట్ ట్యాక్స్ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, వెంటనే పెంచిన బస్సు చార్జీలను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కదిరి రమేష్, వెంకట చంద్రయ్య, రాచపల్లి శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పండుగకు ముస్తాబైన హుజురాబాద్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ ముగింపు వేడుకలకు హుజురాబాద్ పట్టణం సిద్ధమైంది. ఆఖరి రోజైన ఖిసద్దుల బతుకమ్మఖిను కన్నుల పండువగా నిర్వహించేందుకు మున్సిపల్ యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా పట్టణ శివారులోని బతుకమ్మ సొళ్ల ప్రాంగణాన్ని అధికారులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. తొమ్మిది రోజుల పాటు ఆడిపాడిన మహిళలు, సద్దుల బతుకమ్మ నాడు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. బతుకమ్మ సొళ్ల వద్ద ఆకర్షణీయమైన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో ప్రాంగణమంతా పండుగ శోభను సంతరించుకుంది. మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడుకోవడానికి వీలుగా విశాలమైన ప్రాంతంలో కార్పెట్లు పరిచారు. అలాగే బతుకమ్మల నిమజ్జనానికి వెళ్లే మార్గంలో రద్దీని నియంత్రించేందుకు, ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకుండా భారీ బారికేడ్లను నిర్మించారు. మోటార్లతో నీటి తరలింపు...బతుకమ్మలను చిలకవాగులో నిమజ్జనం చేయడం ఆనవాయితీ. అయితే ఈసారి వాగులో తగినంత నీరు లేకపోవడంతో అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. సమీపంలోని బావుల నుంచి మోటార్ల ద్వారా వాగులోకి నీటిని పంపింగ్ చేయిస్తున్నారు. కేవలం బతుకమ్మ సొళ్ల వద్దే కాకుండా హుజురాబాద్ పట్టణంలోని పలు ప్రధాన ప్రాంతాల్లోనూ వేడుకలకు ఏర్పాట్లు చేశారు. బోర్నపల్లి చెరువు, దమ్మక్కపేట ప్రాథమిక పాఠశాల, దమ్మక్కపేట ఎల్లమ్మ గుడి, దమ్మక్కపేట పరకాల క్రాస్ రోడ్డు, కరీంనగర్ ప్రధాన రహదారిలోని లవ్ హుజురాబాద్ పార్కు (ఎస్సా రెస్సీ



కెనాల్ పక్కన), కొత్తపల్లి నాగమయ్య గుడి, ఇప్పల్ నర్సింగాపూర్ కెనాల్ వద్ద గల పోచమ్మ గుడి, గణేష్ నగర్ తదితర ప్రాంతాల్లో మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు అనువైన వసతులు కల్పించారు. మున్సిపల్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఏర్పాట్లను పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు స్వయంగా పర్యవేక్షి ంచారు. హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, తహశీల్దార్ జక్కని నరేందర్, టౌన్ సీఐ టి. కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ బి. కిషన్ తదితరులు ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. వీరితో పాటు పలువురు నాయకులు సొల్లు సునీత, నాంపల్లి శ్రీనివాస్, ఎండి. ఖాలిక్, గోస్కుల రాజ్ కుమార్, వి. వెంకటేశ్వర్లు, మేకల తిరుపతి, సొల్లు బాబు, సందమల్ల బాబు, బండ నవీన్, గంట కిరణ్ రెడ్డి, ఏఈ నరేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్, ఆర్ఐ ప్రవీణ్, పోలు వినయ్, వినయ్, ప్రతాప రాజు తదితరులు క్షేత్రస్థాయిలో ఉండి పనులను పర్యవేక్షి ంచారు.



కాట్రపల్లిలో పశువుల దొంగల కలకలం మూడు బర్రెల చోరీ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో పశువుల దొంగలు కలకలం సృష్టించారు. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు గ్రామంలోని మూడు బర్రెలను అపహరించుకుపోయారు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... కాట్రపల్లికి చెందిన రైతు తాళ్లపల్లి భగవాన్ కు చెందిన రెండు బర్రెలను, అలాగే అదే గ్రామానికి చెందిన జంపాల శ్రీనివాస్ కు చెందిన మరో బర్రెను శుక్రవారం రాత్రి సమయంలో దొంగలు ఎత్తుకెళ్లారు. ఉదయం చూసేసరికి పశువులు కనిపించకపోవడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. రాత్రికి రాత్రే మూడు పశువులు చోరీకి గురికావడంతో మిగతా రైతులు, గ్రామస్తులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

గంజాయి సేవించిన ముగ్గురు యువకులను గుర్తించిన పోలీసులు



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము ఘనముక్కుల గ్రామం వైపు వీణవంక పోలీసులు శనివారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా కూర్చున్న అదే గ్రామానికి చెందిన గాజుల సన్నీ,కనుకుంట్ల రుత్విక్,గాజుల సిద్ధార్థ లు అక్కడినుండి వెళ్లి పోవడానికి ప్రయత్నించగా,వారిని అదుపులోకి గంజాయి సంబంధించిన టి హెచ్ సి పరీక్షలు నిర్వహించగా వారికి పాజిటివ్ పలితాలు వచ్చాయని ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.వీరిని పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి,సంబంధిత వైద్య పరీక్షలు జరిపించి,కోర్టులో హాజరు పరచగా,వారిని అక్కడి నుండి డి.. అడిక్షన్ కేంద్రానికి తరించినట్లు ఆయన వివరించాడు.

ఇల్లందకుంట మండలంలో వైభవంగా మహా చండీ హోమం.



ఇల్లందకుంట, ప్రభాతవార్త

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలో మహాచండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో, వేదమంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహించారు. దుర్గాదేవి స్వరూపమైన చండీమాత అనుగ్రహం పొందాలనే సంకల్పంతో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా గణపతి పూజ, కలశ స్థాపన, అమ్మవారి ప్రత్యేక అర్చనలు నిర్వహించిన అనంతరం వేదపండితుల శ్రీహర్ష చార్యులు ఆధ్వర్యంలో మహా చండీ హోమాన్ని శాస్త్రోక్తంగా చేపట్టారు. దేవీ మాహాత్మ్య పారాయణం, వేదమంత్రాల పఠనంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. అనంతరం పూర్ణాహుతి, మహా హారతి కార్యక్రమాలను నిర్వహించారు. లోకకల్యాణం, సకలజనుల శ్రేయస్సు, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. మహా చండీ హోమంలో పాల్గొనడం ద్వారా అమ్మవారి ఆశీస్సులు లభిస్తాయని భక్తులు విశ్వసిస్తారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శేషచార్యులు, వంశీ, రాము, మాజీ ఎంపీటీసీ కటంగూరి రామ్ స్వరన్ రెడ్డి, భవాని స్వాములు, గ్రామ ప్రజలు భక్తులు పలువురు పాల్గొన్నారు.

కరువు బాధిత రైతులను ఆదుకోవాలి

పెద్దపల్లికి చేరుకున్న సాదిక్ ఫౌండేషన్ 14 రోజుల ప్రజా యాత్ర

అసైన్డ్ భూములకు హక్కులు, విద్యారంగానికి 20 శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్

పెద్దపల్లి, ప్రభాతవార్త: కరువు పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సాదిక్ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది సాదిక్ అలీ డిమాండ్ చేశారు. రైతుల హక్కులు, భూమి హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఆయన నాయకత్వంలో అక్టోబర్ 12న ప్రారంభమైన ప్రజా యాత్ర జనగామ, సిద్దిపేట, సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాల మీదుగా శనివారం ఉదయం పెద్దపల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా కోసం ప్రజా మద్దతు కూడగట్టడంతో పాటు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కులగణనలో బీసీ పదాన్ని చేర్చాలని కోరుతున్నట్లు తెలిపారు. భూభారతి, 22ఏ భూముల సమస్యలను గ్రామసభలు, పట్టణ వార్డు సభల ద్వారా అధికారులను బాధ్యులను చేస్తూ జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో పరిష్కరించాలని సూచించారు. కరువు పరిస్థితులపై అధ్యయనం చేసి పేద రైతులకు సహాయం అందించాలని, అసైన్డ్ భూములపై పూర్తి హక్కులు కల్పించాలని, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజలను చైతన్యపరిచేందుకు 14 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ యాత్ర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కరువు నివారణకు సహకారం కోరిన ముఖ్యమంత్రి ప్రకటనను స్వాగతిస్తున్నామని, అయితే జిల్లా కలెక్టర్లు



క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల పరిస్థితులను పరిశీలించడం లేదని విమర్శించారు. సిద్దిపేట జిల్లా లెనిన్ గ్రామం, నిజామాబాద్ జిల్లా సిర్నాపల్లి ప్రాంత తండాల్లో వరి పంటలు ఎండిపోవడాన్ని ప్రత్యక్షంగా చూశామని, పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్ మండలం ఈదులాపూర్‌లోనూ పంటలు దెబ్బతింటున్నాయని తెలిపారు. ఉపాధి హామీ పనులతోనే కరువును అధిగమించలేమని, కేంద్ర ప్రభుత్వం కూడా సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. పెద్దపల్లి జిల్లా భూరక్షణ సమితి అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య యాత్రకు మద్దతు ప్రకటిస్తూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు అసైన్డ్ భూములపై పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూరక్షణ సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడు కే. రాజు, సాదిక్ ఫౌండేషన్ సభ్యులు, కళాకారుల బృందం పాల్గొన్నారు.



విద్యుత్ కోతలు ఆపి సాగునీరు విడుదల చేయాలి

రాఘవపూర్‌లో రైతులతో కలిసి బీజేపీ కిసాన్ మోర్చా నిరసన

రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్

పెద్దపల్లి, ప్రభాతవార్త: వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీటిని సకాలంలో విడుదల చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర, జిల్లా బీజేపీ శాఖలు, కిసాన్ మోర్చా పిలుపు మేరకు శనివారం పెద్దపల్లి మండలం రాఘవపూర్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ నిరసనలో వివిధ గ్రామాల రైతులు, రైతు సంఘాల నాయకులు పాల్గొని తమ సమస్యలను పరిష్కరించాలని ప్లకార్డులు ప్రదర్శించారు. తరచూ విద్యుత్ కోతలు విధించడంతో మోటార్ల నిర్వహణ కష్టమవుతోందని, పంటలకు అవసరమైన సమయంలో నీరు అందక నష్టాలు ఎదురవుతున్నాయని రైతులు తెలిపారు. ఎస్సారెస్పీ నీటిని ముందుగానే విడుదల చేసి ఉంటే పంటలకు మేలు జరిగేదని, ఆలస్యంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కట్కూరి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, సాగుకు అవసరమైన విద్యుత్, నీటిని అందించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లలో తూకం పేరుతో రైతులకు నష్టం జరగకుండా చూడాలని అన్నారు. ధర్నాలో బీజేపీ జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్, యువ మోర్చా అధ్యక్షుడు రామగిరి అఖిల్, కందుల శ్రీనివాస్, కల్లేపల్లి అంజి, వేణు, కుమార్, అన్వేష్ పాల్గొన్నారు.

ఓదెలలో 281వ నేత్రదానం.

మరొకరికి వెలుగులు నింపిన నాగమణి

ఓదెల,ప్రభాతవార్త: మరణానంతరం కూడా ఇతరులకు చూపునందించాలనే సదాశయంతో ఓదెల గ్రామానికి చెందిన పోలోజు నాగమణి నేత్రదానం చేశారు. దీంతో గ్రామంలో 281వ నేత్రదానం పూర్తయింది అని ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మాచారి, గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ నేత్రదాత కుటుంబ సభ్యులను అభినందించారు. నేత్రదానం ద్వారా అంధులకు చూపునందించి వారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని, ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకోవాలని వారు పిలుపునిచ్చారు. నాగమణి నేత్రదానానికి సహకరించిన కుటుంబ సభ్యులు పోలోజు రమేష్, పద్మ, రాకేష్, మోనిక, ముత్తూజు, భవాని, రమేష్‌లను అభినందించారు. ఓదెలలో ఇప్పటివరకు 281 నేత్రదానాలు జరగడం గ్రామస్థుల సేవాభావానికి నిదర్శనమని మెరుగు భీష్మాచారి పేర్కొన్నారు.





పెద్దపల్లి జిల్లాలో ఆయుష్ శాఖలో 6 పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ జి.ఎన్. అరుణ

అక్టోబర్ 22 నుంచి 27 వరకు దరఖాస్తుల స్వీకరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలో జాతీయ ఆయుష్ మిషన్ కార్యక్రమం కింద అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 6 పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ జి.ఎన్. అరుణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టులు 3, ఫార్మాసిస్ట్, సైకోసోషల్ కౌన్సెలర్, యోగా ప్రొఫెషనల్ పోస్టులు ఒక్కొక్కటి చొప్పున ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. మెడికల్ ఆఫీసర్‌కు నెలకు రూ.40,000, ఫార్మాసిస్ట్‌కు రూ.15,000, యోగా ప్రొఫెషనల్‌కు రూ.28,000 వేతనం చెల్లిస్తారని, సైకోసోషల్ కౌన్సెలర్‌కు ఒక్కో సెషన్‌కు రూ.500 చొప్పున, సంవత్సరానికి కనీసం 200 విజిట్స్‌కు పారితోషికం ఉంటుందని వివరించారు. ఆయుర్వేదం, యునాని, హోమియోపతి లేదా నేచురోపతిలో నిర్దేశిత విద్య, ఇంటర్న్‌షిప్ పూర్తి చేసినవారు మెడికల్ ఆఫీసర్ పోస్టుకు, డి.ఫార్మసీ, బి.ఫార్మసీ లేదా ఫార్మాడి ఉత్తీర్ణులై తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్‌లో రిజిస్టర్ అయినవారు ఫార్మాసిస్ట్ పోస్టుకు అర్హులని తెలిపారు. సైకోసోషల్ కౌన్సెలర్‌కు సోషల్ వర్క్‌లో మాస్టర్స్ డిగ్రీ, యోగా ప్రొఫెషనల్‌కు నేచురోపతి డిగ్రీ లేదా గుర్తింపు పొందిన డిప్లొమా ఇన్ నేచురోపతి అండ్ యోగిక్ సైన్సెస్ అర్హత అవసరమని పేర్కొన్నారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, మాజీ సైనికులకు 3 సంవత్సరాల వయోసడలింపు ఉంటుందని తెలిపారు. దరఖాస్తు ఫారమ్, సూచనలను పెద్దపల్లి జిల్లా అధికారిక వెబ్‌సైట్ https://www.peddapalli.telangana.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. రూ.300 డిమాండ్ డ్రాఫ్ట్‌ను "గవర్నమెంట్ హోమియో డిస్పెన్సరీ ధర్మారం" పేరుతో తీసి దరఖాస్తుకు జతచేయాలని సూచించారు. పూర్తి చేసిన దరఖాస్తులను అవసరమైన ధ్రువపత్రాల స్వీయ ధృవీకరించిన ప్రతులతో అక్టోబర్ 22 నుంచి 27 వరకు ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పెద్దపల్లిలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో నేరుగా లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా సమర్పించాలని తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, అర్హత పరీక్ష మార్కుల మెమోలు, సంబంధిత రిజిస్ట్రేషన్, కుల ధ్రువీకరణ, స్టడీ, దివ్యాంగుల లేదా మాజీ సైనికుల ధ్రువపత్రాలు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, అక్కాలెడ్జ్‌మెంట్ కార్డు జతచేయాలని పేర్కొన్నారు. గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులను తిరస్కరిస్తామని, అర్హత పరీక్ష మార్కులు, వెయిటేజీ, రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా ఎంపిక చేసి మెరిట్ జాబితాను జిల్లా వెబ్‌సైట్‌లో ప్రచురిస్తామని తెలిపారు.

పెద్దపల్లి వార్త



ప్రజా సమస్యలపై పోరాటాలకు గుర్తింపుగా కీలక పదవులు

మాడుగుల అశోక్‌కు యువ మేధావుల ఫోరమ్ రాష్ట్ర పగ్గాలు

ప్రధాన కార్యదర్శిగా మహంకాళి సతీష్‌కు బాధ్యతలు



పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర యువ మేధావుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడిగా కుందనపల్లి గ్రామానికి చెందిన మాడుగుల అశోక్ నియమితులయ్యారు. జాతీయ కమిటీ నిర్ణయంతో ఆయన నియామక ఉత్తర్వులు వెలువడ్డాయి. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం పోంతుపల్లి గ్రామానికి చెందిన మహంకాళి సతీష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. వీరిద్దరూ రెండేళ్ల కాలపరిమితితో పదవుల్లో కొనసాగుతారు. 2007 నుంచి ఫోరమ్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న అశోక్, విద్యార్థుల ఫీజుల అంశం, ధరణి పోర్టల్ వల్ల పేదలకు ఎదురవుతున్న సమస్యలు, ఆపరేషన్ కగార్ వంటి అంశాలపై గళమెత్తారు. గతంలో జాతీయ కన్వీనర్‌గా, రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర అధ్యక్ష పదవి కట్టబెట్టారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం కుందనపల్లికి చెందిన అశోక్ ప్రస్తుతం పెద్దపల్లిలోని టీఎన్‌టీ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజల హక్కుల పరిరక్షణకు, సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తానని, ప్రజా సమస్యలపై పోరాటాన్ని కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు. త్వరలో మిగిలిన రాష్ట్ర కమిటీని ప్రకటించనున్నట్లు సంస్థ నాయకత్వం తెలిపింది. అశోక్ నియామకంపై ఆయన స్వగ్రామ ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు అభినందనలు తెలియజేశారు.

ఖాళీ ఉద్యోగాల భర్తీకి వెంటనే నోటిఫికేషన్లు ఇవ్వాలి

నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

పెద్దపల్లి బస్టాండ్ వద్ద బీజేవైఎం ఆందోళన

పెద్దపల్లి, ప్రభాతవార్త: నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని బీజేవైఎం నాయకుడు రామగిరి అఖిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుందా గణేష్ పిలుపు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కరే సంజీవ్ రెడ్డి సూచనల మేరకు పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ వద్ద బీజేవైఎం ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అఖిల్ మాట్లాడుతూ ఉద్యోగ నోటిఫికేషన్లు వెలువడకపోవడం, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో లక్షలాది మంది యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు జారీ చేయాలని, యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చి నియామకాలను వేగవంతం చేయాలని కోరారు. నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేకుంటే బీజేవైఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఆందోళనలో బీజేపీ జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్‌తో పాటు అనిల్ రావు, శివంగారి రాజేష్, శివసాయి, సాయి సతీష్, గడసి సతీష్, రేండ్ల వేణు, రాజేందర్ రెడ్డి, బొడ్డుపల్లి శ్రీను, కిరణ్, చందు, రాకేష్, ఆకాష్, బండి శ్రవణ్, వేముల శ్రవణ్, నవీన్, బియ్యపు శ్రీనివాస్, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.



హామీలపై కాంగ్రెస్‌ది మోనమెందుకు?

వైద్య బోర్డులు, సొంతింటి పథకం ఏమయ్యాయి టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి



గోదావరిఖని, ప్రభాత వార్త: సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా గత పాలనపై విమర్శలు చేయడం మానుకోవాలని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విమర్శలు ఆత్మవిమర్శకు దారితీయాలని, కార్మికులకు మేలు చేసే మార్పులకు దోహదపడాలని పేర్కొన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కోల్ ఇండియాలో అమలవుతున్న వైద్య బోర్డుల విధానం, నెలవారీ బోర్డుల సంఖ్య, ఉద్యోగ నియామకాలపై గుర్తింపు సంఘాలు స్పష్టత ఇవ్వాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో సింగరేణిలో 113 వైద్య బోర్డుల ద్వారా 13,414 మందికి ఉద్యోగాలు కల్పించామని, గతంలో మిగిలిపోయిన మరో 3,100 మందికి కూడా అవకాశం ఇచ్చామని తెలిపారు. అదనంగా బాహ్య నియామకాల నోటిఫికేషన్ ద్వారా సుమారు 4,000 మందికి ఉద్యోగాలు వచ్చాయని పేర్కొంటూ, ఈ అంశాలపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.సింగరేణి అభివృద్ధి చెందలేదనే విమర్శలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని రాజిరెడ్డి అన్నారు. బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఉత్పాదకత, టర్నోవర్, లాభాల వాటా వంటి అంశాల్లో యాజమాన్యం వద్ద ఉన్న గణాంకాలతో చర్చించేందుకు సిద్ధమని ప్రకటించారు. ఆధారాలు లేకుండా విమర్శలు చేయడం సరికాదన్నారు.బీఆర్ఎస్ పాలనలో కార్మికులకు అందించిన సంక్షేమ ప్రయోజనాలను గుర్తించాలని సూచించారు. కార్మికులకు ఏసీ సౌకర్యం, విద్యుత్ ఛార్జీలపై రాయితీలు, తల్లిదండ్రులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం, విద్యా సదుపాయాల విస్తరణ వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. గోదావరిఖనిలో క్యాథలాబ్ ప్రారంభానికి, వైద్య కళాశాల ఏర్పాటుకు గత పాలనలోనే చర్యలు మొదలయ్యాయని పేర్కొన్నారు. కార్మికుల పిల్లలకు వైద్య విద్యలో లభించిన అవకాశాల వల్ల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గిందన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీల అమలుపై రాజిరెడ్డి ప్రశ్నలు సంధించారు. సొంతింటి పథకం, క్వార్టర్లను కార్మికుల పేర్లపై బదిలీ చేయడం, వడ్డీలేని రుణం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు, మారుపేర్ల సమస్య పరిష్కారం, విధుల నుంచి తొలగించిన కార్మికుల సమస్యలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత సంవత్సరానికి రూ.1,754 కోట్ల లాభాల నేపథ్యంలో 34 శాతం వాటా పంపిణీతో ఒక్కో కార్మికుడికి సుమారు రూ.1.53 లక్షలు వస్తున్నాయని, గతంతో పోలిస్తే రూ.40 వేల నుంచి రూ.45 వేల వరకు తగ్గుదల ఉంటోందని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పాలనలో లాభాల వాటాను 16 శాతం నుంచి 32 శాతానికి పెంచామని, లాభాలు తగ్గిన సందర్భాల్లోనూ వాటాను పెంచిన సందర్భాలున్నాయని గుర్తుచేశారు. తెలంగాణ ఇంక్రిమెంట్, వడ్డీలేని రుణాలు, వృత్తి పన్ను రద్దు, ఆదాయపు పన్ను మినహాయింపునకు సంబంధించిన తీర్మానం వంటి అంశాలను ప్రస్తావించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, విద్య, వైద్యం, ఆర్థిక ప్రయోజనాల కోసం గతంలో తీసుకున్న చర్యలను విస్మరించవద్దన్నారు. కాంగ్రెస్ నాయకులు, గుర్తింపు సంఘాల ప్రతినిధులు కార్మికులకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని సూచించారు.ఈ సమావేశంలో టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాధాసు రామమూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, కోశాధికారి చెల్పూరి సతీష్, కేంద్ర నాయకులు ఇందూరి సత్యనారాయణ, పోలాడి శ్రీనివాసరావు, వాసర్ల జోసెఫ్, అండగట్ల గోపి, తోట తిరుపతి, దాదా సతీష్, సిరిపోతుల గోపి, జనగామ ప్రమోద్, యాకూబ్ పాషా, ధర్మాజీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

ప్రశాంతంగా దుర్గాదేవి నిమజ్జన వేడుకలు నిర్వహించాలి....

ట్రాక్టర్లపై చిన్నారులను ఎక్కించొద్దు.. ఉత్సవ కమిటీ సభ్యులకు ఏసీపీ గజ్జి కృష్ణ సూచనలు



సుల్తానాబాద్, ప్రభాతవార్త: దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ సూచించారు. శనివారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని వివిధ గ్రామాల దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పండుగ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.నిమజ్జన ఊరేగింపులో మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ట్రాక్టర్లపై చిన్నారులను ప్రమాదకరంగా కూర్చోబెట్టి వాహనాలు నడపవద్దని స్పష్టం చేశారు. ఊరేగింపు సమయంలో విద్యుత్ తీగలను గమనించాలని, రహదారులపై గుంతలు, స్పీడ్ బ్రేకర్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని డ్రైవర్లకు సూచించారు. వాహనాలను అతివేగంగా నడపకుండా నియంత్రణలో ఉంచుకోవాలన్నారు.మహిళలు కోలాటం ఆడే సమయంలో, రహదారి పక్కన విశ్రాంతి తీసుకునే సందర్భాల్లో ట్రాక్టర్ డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరిగితే ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.నిమజ్జన కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, చెరువుల్లోకి చిన్నారులను దిగనివ్వకూడదని సూచించారు. క్రేన్ సౌకర్యం లేనందున పెద్దవారే తగిన జాగ్రత్తలతో నిమజ్జనం నిర్వహించాలని కోరారు. ప్రజలందరూ పోలీసుల సూచనలు పాటిస్తూ పండుగను సంతోషంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని ఏసీపీ గజ్జి కృష్ణ తెలిపారు.ఈ సమావేశంలో సీఐ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్ఐ చంద్రకుమార్, అదనపు ఎస్ఐ అశోక్‌రెడ్డి, పోలీసు సిబ్బంది, వివిధ గ్రామాల దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నూతన అదనపు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వెటర్నరీ డిడిఏడి



జగిత్యాల అగ్రికల్చర్(ప్రభాతవార్త) పశు వైద్య పశుసంవర్ధక శాఖ పరంగా నూతనంగా రెవెన్యూ విభాగానికి వచ్చినటువంటి జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి ప్రసునాంబ మను శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జగిత్యాలడిస్ట్రిక్ వెటర్నరీ అనిమల్ హస్బెండ్రీ ఆఫీసర్ డాక్టర్ బొల్లం ప్రకాష్ డిస్ట్రిక్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ స లు వాజి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం బొకేతో అభినందనలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ నరేష్ రెడ్డి కార్యాలయం సూపరిండెంట్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ సరఫరా వేళలు

మార్చి పంటలు కాపాడాలి

మల్యాల ,ప్రభాతవార్త: వ్యవసాయ బావులు, బోర్ లపై ఆధారపడి వరి సాగు చేస్తున్న రైతులకు పంటలకు సరిపడా విధంగా తెల్లవారుజామున త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు, తాటిపెల్లి లో పంట పొలాలకు ఉదయం 7 గంటలకు త్రీఫేస్ సప్లై చేయడం వల్ల పొలాలకు పూర్తిస్థాయిలో నీరందడం లేదని దేవుని గుట్టయ్య అనే రైతు వాపోయారు, ఇదేవిధంగా పలు గ్రామాలలో కూడా పంటలు చేతికి వచ్చే సమయంలో కరెంటు వల్ల ఇబ్బందులు మొదలయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, కాగా, 15 రోజుల్లో పంటలు ముగింపు దశకు వచ్చిన పంటలకు త్రీఫేస్ సప్లై సమయాలను మార్చాలని మానాల గ్రామ సర్పంచ్ బల్మూరి పాపారావు విద్యుత్ అధికారులకు సూచించారు, ఉదయం 7 గంటల పూట విద్యుత్ సరఫరా చేయడం వల్ల అప్పటికే భూమి పొడి బారి పోతుందని, దీంతో నీరు సరఫరా కొద్ది పాటి మడుగుల మట్టుకే చేరి మిగిలిన మడులకు ఆవిరైపోతుందన్నారు, దీనివల్ల పొలం లో పూర్తిస్థాయి నీరు చేరక పొట్ట దశకు వచ్చిన వరి పంట ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు, ఇప్పటికైనా అధికారులు గ్రహించి తెల్లవారుజాము 4 గంటల ప్రాంతంలోనే 15 రోజులపాటు బావులకు మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తే ఆ సమయంలో పొలంలో విస్తీర్ణం అంతా నీరంది పంటలను కాపాడు కొనగలమని అన్నారు,



చొప్పదండి వార్త





సీసీ కెమెరాలు ఏర్పాటుతో గ్రామాలకు మరింత రక్షణ : సీఐ రాజ్ కుమార్

మల్యాల, ప్రభాతవార్త; గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని, అన్ని గ్రామాలలో వ్యాపార సముదాయాలు ,ముఖ్య కూడలి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుతో దాతలు ముందుకు రావాలని మల్యాల సిఐ మాదాసు రాజు కుమార్ అన్నారు, మండలంలోని గుడిపేట గ్రామంలో సీసీ కెమెరాలు శనివారం గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ ఇట్టి రెడ్డి శ్వేత అంజిరెడ్డి, ఎస్ఐ సందీప్ ల తో కలిసి ప్రారంభించారు, గ్రామానికి చెందిన లింగారెడ్డి, మహేష్, నరేష్ ,శేఖర్ సాగర్ లు గ్రామంలో ఆరు చోట్ల కెమెరాల ఏర్పాటుకు సహకరించడం పట్ల ఆయన అభినందించారు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల శాంతిభద్రతలు, నేరాలు అదుపులో ఉంటాయని, గ్రామానికి రక్షణతో పాటు ఏదైనా సంఘటన జరిగినప్పుడు వీటి పుటేజుల ద్వారా నేర పరిశోధన సులభంగా జరిగి బాధితులకు సత్వర న్యాయం పొందే అవకాశం ఉందన్నారు, గ్రామ సర్పంచ్ శ్వేత అంజిరెడ్డి మాట్లాడుతూ, ఆరు నెలల్లో గ్రామంలో దాతల సహాయంతో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పూర్తి రక్షణ వలయంలో పంచాయతీని నిలుపుతామన్నారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మ్యాక లక్ష్మణ్, మంద తిరుపతి, బండి రవి తోపాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు,

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులు

మల్యాల, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల్లో మల్యాల ఆల్ఫోర్స్ స్కూల్ విద్యా ర్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో ముగ్గురు విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించడంతో పాటు, రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న కరాటే పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన నిష్విత్ ,వరుణ్ తేజ్, సాత్విక్ అనే విద్యార్థులు వివిధ విభాగాలలో ఎంపిక కాగా, ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి వారిని అభినందించారు

కాళేశ్వరం నీళ్లున్నా సాగుకు నీరు దిక్కులేదు

పంటలకు కరెంటు ఇవ్వలేని దౌర్భాగ్యపు ప్రభుత్వం
చల్మెడ లక్ష్మీనరసింహారావు
రైతుల విద్యుత్ సమస్యలపై వేములవాడ సబ్‌స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ ధర్నా

వేములవాడ ప్రభాతవార్త

కాళేశ్వరం జలాలు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని సద్వినియోగం చేసుకోకుండా రైతులను సాగునీటి కోసం ఇబ్బందులకు గురిచేస్తున్నారని, మరోవైపు కష్టపడి సాగు చేసిన పంటలను కాపాడుకునేందుకు అవసరమైన నాణ్యమైన విద్యుత్‌ను కూడా ప్రభుత్వం అందించలేకపోతోందని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. చెక్కపల్లి రహదారిలోని సబ్‌స్టేషన్ వద్ద రైతులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి విద్యుత్ కోతలకు నిరసనగా ఆయన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ.. వేములవాడ నియోజకవర్గంలోని రుద్రంగి, కోనరావుపేట తదితర ప్రాంతాల్లో పొలాల్లో నీరు ఉన్నప్పటికీ మోటార్లు నడిపేందుకు సరిపడా విద్యుత్ అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఒక్క మడికి నీరు పెట్టేలోపే కరెంటు కట్..పంటలు చేతికొచ్చే కీలక సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే రైతులు తీవ్రంగా నష్టపోతారని చల్మెడ ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో వ్యవసాయ విద్యుత్ సరఫరా లేకపోగా, ఉదయం అందుతున్న కొద్దిపాటి విద్యుత్ కూడా కోతలతో సక్రమంగా రావడం లేదని ఆరోపించారు. ఒక మడికి నీరు పెట్టేలోపే కరెంటు నిలిచిపోతే మరో మడికి నీరు అందించలేని పరిస్థితి ఏర్పడుతోందన్నారు.ప్రభుత్వం సూచించిన సన్నరకం వరి సాగు చేసిన రైతులకు పంట పక్వానికి రావడానికి మరింత సమయం అవసరమని, ప్రస్తుతం పంట కీలక దశలో ఉన్నందున నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.కాళేశ్వరం నీటిని ఎందుకు వినియోగించడం లేదు?కరువు పరిస్థితులను ముందుగానే గుర్తించి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని ఎత్తిపోసి చెరువులు, కుంటలు నింపాలని బీఆర్ఎస్ తరఫున ముందుగానే సూచించామని చల్మెడ తెలిపారు. నీరు అందుబాటులో ఉన్న సమయంలోనే ప్రాజెక్టులను సమర్థంగా వినియోగించి ఉంటే రైతులకు రెండో పంట సాగులో ఇబ్బందులు తగ్గేవని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా రైతులకు ఉపయోగపడేలా నీటి నిర్వహణపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు.బొగ్గు కొరతపై ప్రభుత్వం సమాధానం చెప్పాలిరాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలు, విద్యుత్ ఉత్పత్తిపై ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాల్సి ఉందని చల్మెడ అన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌తో పాటు ఇతర విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గు నిల్వలు ఎందుకు ముందుగానే సమకూర్చలేదని ప్రశ్నించారు.ఒక అధికారి లేదా చీఫ్ ఇంజినీర్‌పై చర్యలు తీసుకోవడం మాత్రమే సమస్యకు పరిష్కారం కాదని, బొగ్గు సరఫరా నుంచి విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ వరకు వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించి సరిచేయాలని సూచించారు.రైతులకు బోనస్ కాదు.. ముందుగా పంటను కాపాడాలిరైతులకు సాగునీరు, విద్యుత్ అందించకుండా పంటలు ఎండిపోయే పరిస్థితి కల్పించి, ఆ తర్వాత ధాన్యం కొనుగోలు, బోనస్ గురించి మాట్లాడటం వల్ల ప్రయోజనం ఏమిటని చల్మెడ ప్రశ్నించారు. రైతు పంట పండించే పరిస్థితులను కల్పించడమే ప్రభుత్వ మొదటి బాధ్యత అన్నారు.పంటలు ఎండిపోతే రైతులతో పాటు వ్యవసాయ కూలీలు కూడా నష్టపోతారని, దిగుబడులు తగ్గితే నిత్యావసర వస్తువుల ధరలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఆది శ్రీనివాస్ ఎందుకు స్పందించడం లేదు?వేములవాడ నియోజకవర్గంలోని రుద్రంగి, కోనరావుపేటతో పాటు పలు మండలాల్లో రైతులు విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతున్నా స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎందుకు స్పందించడం లేదని చల్మెడ ప్రశ్నించారు.ఎమ్మెల్యే సొంత గ్రామమైన రుద్రంగిలోనే రైతులు కరెంటు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, అయినా రైతుల సమస్యలపై ఆయన గళమెత్తకపోవడం బాధాకరమన్నారు. నియోజకవర్గంలో రైతులకు ఎన్ని గంటలు నాణ్యమైన విద్యుత్ అందుతోంది, ఎక్కడెక్కడ కోతలు విధిస్తున్నారు, పంటలను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో ప్రజలకు ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం విద్యుత్ కోతలను నివారించి, పంట చేతికొచ్చే వరకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గొస్కుల రవి, నాయకులు రామతీర్థం రాజు గడ్డం హన్మండ్లు, ఏష తిరుపతి, కట్కం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ మోర్చా బలోపేతమే లక్ష్యం

..జిల్లా ప్రధాన కార్యదర్శిగా తిరుపతి

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామానికి చెందిన మల్లారం తిరుపతి నియమితులయ్యారు. ఆయన నియామకంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎంపికైన జిల్లా కార్యవర్గం పార్టీ బలోపేతానికికృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేలా ఎస్సీ మోర్చా నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయాలని సూచించారు.ఎస్సీ వర్గాల అభ్యున్నతి, హక్కుల పరిరక్షణ, సామాజిక సాధికారత కోసం నూతన కార్యవర్గం చిత్తశుద్ధితో పనిచేయాలని గోపి పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. సమిష్టి కృషితో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎస్సీ మోర్చాను మరింత బలోపేత చేయాలని ఆకాంక్షించారు.జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మల్లారం తిరుపతి మాట్లాడుతూ, తనకు ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎస్సీ మోర్చా అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. నాయకులు, కార్యకర్తల సహకారంతో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపితో పాటు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు, వివిధ మండలాల అధ్యక్షులు, ఎస్సీ మోర్చా నాయకులు, ఇతర విభాగాల ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, నూతనంగా నియమితులైన మల్లారం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



దుర్గాదేవి అమ్మవారికిలక్ష్మీనరసింహారావు ప్రత్యేక పూజలు

చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండలం మల్యాల, లింగంపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మల్యాల గ్రామంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. అనంతరం లింగంపేట గ్రామంలో నిర్వహించిన కుంకుమ పూజల్లో పాల్గొని దుర్గాదేవి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, మాజీ సింగల్ విండో చైర్మన్లు జలగం కిషన్ రావు, తిప్పని శ్రీనివాస్, సర్పంచులు శారద అబ్రాహం, కొక్కుల నరేష్, నాయకులు దప్పుల అశోక్, భైరగోని రమేష్, దుమ్ము ఆనంద్, బత్తుల కమలాకర్, పోతురాజు తిరుపతి, ఆకుల ఎల్లయ్య, గట్టు లక్ష్మీనారాయణ, అన్నం శ్రీధర్, గాజుల సత్తయ్య, గుడిసె రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వేములవాడ వార్త



రైతుల సాగునీరు, విద్యుత్ సమస్యలపై ఈ నెల 23న కలెక్టరేట్ ఎదుట బీజేపీ ఆందోళన

బోయిన్పల్లి మండలంలో సన్నాహక సమావేశం

బోయిన్ పల్లి ప్రభాత వార్త .

.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సాగునీరు అందించడంలో, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో విఫలమవుతోందని నిరసిస్తూ, ఈ నెల 23న భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బీజేపీ బోయిన్పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ గారి అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించనున్న ఈ ఆందోళన కార్యక్రమం ద్వారా రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీరు, విద్యుత్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, రైతులకు న్యాయం చేయాలని బీజేపీ డిమాండ్ చేయనుంది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారంలో నిరక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. సాగునీరు, విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొంటూ, ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు...ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి మాజీ మండలం అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శిలు మెరుపుల గంగాధర్ గౌడ్ రాజేంద్రప్రసాద్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పసికంటి వెంకటేష్ , ఎస్సీ మోర్చా మండలం అధ్యక్షులు సుంకపాక ప్రభు, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు తిప్పర వేణి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గంగాధర్ చారి, సారంపల్లి రాజు ,స్వామి కుమార్, భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు, రమేష్, బ్రహ్మప్రసాద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గామాత



ఘనంగా కుంకుమ పూజ

చందుర్తి: ప్రభాతవార్త

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో పల్లె మీద యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారు ఏడవ రోజు శనివారం మహాలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతకు భక్తులు కుంకుమ పూజలు నిర్వహించారు. కుంకుమ పూజలో పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొన్నారు.యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు మ్యాకల రాజు, పందిరి శ్రీనివాస్. తాళ్ల పెళ్లి కాశీనాథం. అటుకుల మధుసుధన్.ఆడ గట్ల గంగాధర్. గడ్డం అనిల్, వడ్నాల శ్రీనివాస్. శశాంక్. మానుకనాగరాజు. చిగుర్ల గిరీష్ భవాని దీక్షలు చేవట్టారు.చందుర్తి మండలంలో పలు గ్రామాల్లో దుర్గ మాత వద్ద భక్తుల ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి సలహా కమిటీ సభ్యుడిగా కాచే

మంథని రూరల్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి సలహా కమిటీ సభ్యుడిగా మంత్రి శ్రీధర్ బాబు అనుచరుడు, మంథనికి చెందిన న్యాయవాది, సామాజిక కార్యకర్త శశిభూషణ్ కాచె నియమితులయ్యారు. ఈ మేరకు కమిషన్ కార్యదర్శి వి. రాంచందర్ ఈ నెల 16న ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీ సభ్యుడిగా ఆయన మూడేళ్ల పాటు బాధ్యతలు నిర్వహించనున్నారు. విద్యుత్ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై సలహాలు, సూచనలు అందించే కీలక కమిటీలో శశిభూషణ్ కాచెకు మరోసారి అవకాశం లభించింది. ఆయన ఈ కమిటీలో సభ్యుడిగా నియమితులు కావడం ఇది మూడోసారి. న్యాయవాదిగా , సామాజిక కార్యకర్తగా మంథని ప్రాంతంలో ఆయనకు ఉన్న అనుభవం కమిటీ బాధ్యతల నిర్వహణలో



ఉపయోగపడనుంది. తన నియామకానికి సహకరించిన తెలంగాణరాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ జస్టిస్ దేవరాజునాగార్జున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబులకు శశిభూషణ్ కాచె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి సహకారంతో మచ్చుపేట గ్రామాభివృద్ధికి కృషి

సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్

ముత్తారం, ప్రభాతవార్త:

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో మచ్చుపేట గ్రామాభివృద్ధికి తన సాయశక్తుల కృషి చేస్తున్నానని సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ అన్నారు. ముత్తారం మండలంలోని మచ్చుపేటలో మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో గ్రామ పొలిమేర నుంచి గ్రామంలోకి వచ్చే మార్గంలో దాదాపు కిలోమీటర్ మేర విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయించి, వాటికి స్ట్రీట్ లైట్లు బిగించారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీతో కలిసి సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, రాత్రి వేళల్లో ఆర్టీసీ బస్సు దిగి గ్రామంలోకి వచ్చే వారికి ఇబ్బందులు ఎదురవ్వకుండా, ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా సురక్షి తంగా గ్రామంలోకి చేరుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాళ్లపల్లి కుమారస్వామి



గౌడ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, వార్డు మెంబర్లు కోమల్ల సంధ్యారాణి తిరుపతి, కలవేన దేవరాజ్, బంధారపు సాగర్, దుండె జ్యోతి, రాజేందర్, మడ్డి రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొర్ల స్వామి, వైద్య సత్యనారాయణ, బొడ్డు రవీందర్, గొర్ల వెంకటయ్య, బక్కతట్ల కుమార్ యూత్, మడ్డి రాజు,కాంగ్రెస్ నాయకులు వంగ శీను, అలిశెట్టి మహేష్, గ్రామ పెద్దలు జట్ట వేన రాజయ్య, పందిళ్ల ఓదెలు, కొట్ట శివ

సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలను ఘనంగా నిర్వహించాలి

ఆర్ జి త్రీ జిఎం. సుంకర మధుసూదన్

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో ఆదివారం 18వ తేదీన నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలకు సంబంధించి తగిన ఏర్పాట్లను చేయాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు.శనివారం ఆయన సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో సంబంధిత విభాగాలు చేస్తున్న ఏర్పాట్లను, అలాగే బొక్కల వాగు వద్ద ఏర్పాటు చేస్తున్న బతుకమ్మ ఘాట్ ను పరిశీలించి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం నాడు సాయంత్రం 6 గంటల నుండి సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలను నిర్వహించబడునని, ఈ వేడుకల్లో భాగంగా బతుకమ్మ ఆట పాటలు నిర్వహించడం కోసం తగిన ఏర్పాట్లు చేయడంమే కాకుండా ఉత్తమంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రోత్సాహక



బహుమతులు ప్రధానం చేయబడునని అన్నారు. ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు, కాలనీ మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మలతో విచ్చేసి ఈ వేడుకలను జయప్రదం చేయవసిందిగా కోరారు. ఈ వేడుకల్లో హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .వారితోపాటు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్ర రెడ్డి, బెల్లం శ్రీనివాస్, ఎస్సోటుజిఎం యం.రామ్మోహన్, సివిల్ డిజియం ఎస్.రవికుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

పవిత్రమైన బతుకమ్మలను పారే నీటిలో నిమజ్జనం సర్వదా శుభప్రదం

బొక్కల వాగు వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన ఘాట్‌ను వినియోగించుకోవాలి

అధికార ప్రతినిధి సుదర్శనం

రామగిరి ప్రభాతవార్త

పవిత్రమైన బతుకమ్మలను పారే నీటిలో నిమజ్జనం చేయడం సర్వదా శుభప్రదమని రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా అధికార ప్రతినిధి బి.సుదర్శనం తెలిపారు.ఆదివారం రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో మహిళలు, కాలనీవాసులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.బతుకమ్మ వేడుకల అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు సింగరేణి యాజమాన్యం బొక్కలవాగు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని తెలిపారు. మహిళలు, కాలనీవాసులు, పరిసర ప్రాంతాల ప్రజలు బతుకమ్మలను నిమజ్జనం చేసి,యాజమాన్యం ఏర్పాటు చేసిన



సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు అందరూ సమన్వయంతో వేడుకలను ప్రశాంతంగా నిర్వహించు కోవాలని , బతుకమ్మ నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన ఘాట్‌ను వినియోగించుకొని అమ్మవారి కృపకు ప్రాత్రులు కావాలని, వేడుకలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికార ప్రతినిధి బి.సుదర్శనం విజ్ఞప్తి చేశారు.

నేడు మంత్రి చేతుల మీదుగా సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

ముత్తారం, ప్రభాతవార్త: మంథనిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా నేడు లబ్ధిదారులకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. మంథని నియోజక వర్గానికి చెందిన 302 మంది లబ్ధిదారులకు సి ఎం ఆర్ ఎఫ్ కింద 1కోటి రూపాయల విలువజేసే చెక్కులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. ఇందులో ముత్తారం మండలం నుంచి 34 మంది లబ్ధిదారులకు 11,53,000 రూపాయల విలువజేసే చెక్కులు మంజూరు కాగా, మంత్రి చెక్కులను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులు సకాలంలో హాజరై మంజూరైన చెక్కులను అందుకోవాలని సూచించారు.

మంథని వార్త



డీజే బాక్సుల ఏర్పాటుకు ఆర్థిక సహాయం



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని ఎస్సీ కాలనీలో డీజే బాక్సుల ఏర్పాటుకు మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు రూ.10 వేల ఆర్థిక సహాయం శనివారం అందించారు. పండగ సంబరాల నిర్వహణ కోసం డీజే బాక్సుల ఏర్పాటుకు మాజీ జడ్పిటిసి జగన్మోహన్ రావు తనవంతుగా సహాయం అందించడం పట్ల కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అదే కాలనీకి చెందిన వడ్లకొండ స్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, అతన్ని పరామర్శించి, వైద్య ఖర్చుల కోసం రూ.వెయ్యి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బుచ్చురావు, వార్డు సభ్యుడు మేదరి శేఖర్, డాక్టర్ చారి, కాలనీవాసులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

మంథనిమాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని రూరల్ ప్రభాతవార్త:

దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వేడుకున్నారు. దుర్గాదేవీ నవరాత్రోత్సవాల్లో బాగంగా మంథని పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో శ్రీ దుర్గాదేవి సంస్థాన్‌లో ప్రతిష్ఠించిన అమ్మవారిని కుటుంబసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగాఅమ్మవారిఆశీస్సులతో మంథని నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ,సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం పుట్ట దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో వారు దీక్షాపరులకు స్వయంగా బిక్ష వడ్డించారు. అనంతరం దీక్షాపరులు పుట్ట దంపతులను శాలువాతో సత్కరించి మహాఅన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన

ఎంపీఓ, సర్పంచ్



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లను శనివారం రామగిరి ఎంపీ ఓ మోతే సమ్మిరెడ్డి సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావులు శనివారం పరిశీలించారు. గ్రామంలో వాగు ప్రాంతంలో జెసిబి సహాయంతో నిమజ్జన ఏర్పాట్లను చేశారు. ఆదివారం రాత్రి బతుకమ్మ పండుగ ముగింపు సందర్భంగా బతుకమ్మ ఆడిన తర్వాత మహిళలు ఈ ప్రాంతంలో నిమజ్జనం చేస్తారు. లైటింగ్ కూడా ఏర్పాటు చేయనున్నారు. బతుకమ్మ పండుగ ఘనంగా జరుపుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భద్రపు ప్రవళిక ప్రశాంత్, పంచాయతీ సెక్రెటరీ గంగుల సంతోష్, స్థానిక నాయకులు పబ్బా వెంకటేష్, జక్కుల చందన్, ఖండే గట్టయ్య, సందేవేన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి

పెగడపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్

పెగడపల్లి, ప్రభాతవార్త:

దుర్గా నవరాత్రి ఉత్సవాలు, దసరా పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు. శనివారం పెగడపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ, బీట్ వ్యవస్థ అమలు, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను సమీక్షి ంచారు. పోలీస్‌స్టేషన్ పరిసరాల పరిశుభ్రతతోపాటు ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. దుర్గా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద భద్రతను నిరంతరం పర్యవేక్షి ంచాలని, నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరాల నియంత్రణకు కనిపించేలా పోలీసు గస్తీ నిర్వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో గస్తీని



ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ తనిఖీలో పెగడపల్లి ఎస్సై కుమారస్వామి పాల్గొన్నారు.

అప్రకటిత విద్యుత్ కోతలు ఎత్తివేయాలి

రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

ఎండపల్లి, ప్రభాతవార్త

అప్రకటిత విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే కోతలు ఎత్తివేసి నాణ్యమైన విద్యుత్ అందించాలని బీఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు, వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు చేతికందే సమయంలో విద్యుత్ కోతల వల్ల ఎండిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక, అల్ప విద్యుత్ వోల్టేజీ కారణంగా తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పొలాల్లోని మోటార్లు కాలిపోతున్నాయని, దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే ఎల్‌నినో ప్రభావంతో



నష్టపోయిన రైతులకు విద్యుత్ కోతలు మరింత ఇబ్బందులు కలిగిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసి ఆదుకోవాలని కోరారు.

సద్దుల బతుకమ్మకు ముస్తాబైన ఐతుపల్లి చెరువు

మహిళలకు ఇబ్బందులు కలగకుండా గ్రామ పాలకవర్గం ప్రత్యేక ఏర్పాట్లు పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని ఐతుపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గ్రామ చెరువు వద్ద బతుకమ్మల నిమజ్జనం కోసం మెట్లకు రంగులు వేసి, పరిసరాలను అందంగా తీర్చిదిద్దారు. పండుగకు తరలివచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. గ్రామ పాలకవర్గం ప్రత్యేక చొరవతో చెరువు పరిసరాలు పండుగ శోభను సంతరించుకున్నాయి. ఈ ఏర్పాట్లలో ఉపసర్పంచ్ గోలి సంజీవరెడ్డి, నాయకులు మల్లయ్య, వార్డు సభ్యులు



తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఎండీ కాలనీలో ఘనంగా రాంలీలా ఉత్సవాలు

ఏర్పాట్లు చేస్తున్న ఉత్సవ కమిటీ చైర్మన్ కుంట రాజేందర్ రెడ్డి

తిమ్మాపూర్, ప్రభాత వార్త

:మండలంలోని మహాత్మానగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్ఎండీ కాలనీ రాంలీలా మైదానంలో దసరా ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ కుంట రాజేందర్ రెడ్డి తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా రాంలీలా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఉత్సవాల నిర్వహణ కోసం వేదిక ఏర్పాటు చేయడంతో పాటు లైటింగ్, మైక్ సిస్టమ్ వంటి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. రాంలీలా ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాలను విజయవంతం చేయాలని కుంట రాజేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్, ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి కోరారు.

మహాలక్ష్మి అలంకరణలో అమ్మవారు.. భక్తుల సందడి

అమ్మవారి నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

మండలంలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక శోభతో, అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని వాసవీ మాత ఆలయం, కాలభైరవ అష్టభుజ దుర్గ ఆలయంతో పాటు భీమ్రాజుపల్లిలో దుర్గాభవానీ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు మహాలక్షి ్మ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని కొత్త నోట్లతో అలంకరించి, ప్రత్యేక తోరణాలు ఏర్పాటు చేశారు. మహాలక్షీ ్మదేవి స్వరూపంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయ పరిసరాలు భక్తుల రాకతో సందడిగా మారగా, దుర్గామాత నామస్మరణతో మార్మోగాయి. వైశ్య భవన్‌లో భక్తులకు నిత్య అన్నప్రసాద వితరణ కొనసాగుతోంది. మరోవైపు, రాఘవపట్నంలో అమ్మ భవానీ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. చిన్నారులకు విద్యాభ్యాసం నేర్పించారు. మండల కేంద్రంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం, శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి



దేవాలయాలలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో అమ్మవారు కాలరాత్రి అలంకరణలో దర్శనం ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని అమ్మవారిని దర్శించుకుని, అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో వైశ్య సంఘం సభ్యులు, దుర్గాభవానీ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మన కుమార్, భవానీ దీక్షాపరులు, తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త



కాలరాత్రి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీలక్షీ ్మనరసింహస్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు కాలరాత్రి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేదపండితులు, అర్చకుల ఆధ్వర్యంలో గణపతి పూజ, నవగ్రహ పూజలు, సప్తశతి పారాయణం, చతుఃషష్టి పూజ, శ్రీచక్ర కుంకు మార్చన, చండీహోమం, దేవీ భాగవత పారాయణం, కన్యకా, సువాసిని పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతి సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం స్థానిక మహిళలచే కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం శ్రీయోగ, ఉగ్ర నృసింహస్వామి వార్ల ఉత్సవ మూర్తులను పుష్ప మంటప వాహనంపై ఊరేగించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ శ్రీనివాస్, వేదపండితులు, అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దసరా నవరాత్రుల సందర్భంగా మహా అన్నప్రసాద వితరణ



ధర్మపురి, ప్రభాతవార్త:

దసరా నవరాత్రుల సందర్భంగా ధర్మపురిలోని నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ, సుమారు 3,000 మందికి మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి శాశ్వత సంపూర్ణ మహా అన్నదాన దాతలుగా చాడ బుచ్చన్న-పద్మ దంపతుల కుమారుడు చాడ హరికృష్ణ తన భార్య రమ్యతో కలిసి సహకారం అందించారు.

13 ఏళ్లుగా అమ్మవారి సేవలో న్యూ గోల్డెన్ ఈగల్ యూత్ క్లబ్ అమ్మ భవాని

కీచులాటపల్లి, రాజారాంపల్లి గ్రామాల ఐక్యతకు ప్రతీకగా కుంకుమార్చన, అన్నదానం



పెగడపల్లి, ప్రభాతవార్త:

కీచులాటపల్లి, రాజారాంపల్లి గ్రామాల ఐక్యతకు నిదర్శనంగా న్యూ గోల్డెన్ ఈగల్ యూత్ క్లబ్ అమ్మ భవాని నిలుస్తోంది. గత 13 ఏళ్లుగా దుర్గామాతను ప్రతిష్ఠించి, రెండు గ్రామాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించి, భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగుల రాజశేఖర్‌గౌడ్, లింగంపల్లి కరుణాకర్, అమీరిశెట్టి రాజు, మామిడిపల్లి వంశీ, అయ్యగారు మహేష్‌శర్మతో పాటు గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

తాగునీటి అవసరాలకు ప్రాధాన్యమిస్తూ నీటి వినియోగంపై ప్రణాళికలు

విద్యుత్, సాగునీటి సరఫరాపై ప్రత్యేక అధికారి సమీక్ష.. పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రస్తుత పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకు వినియోగించేలా ప్రణాళికలు రూపొందించాలని ప్రత్యేక అధికారి అధికారులను ఆదేశించారు. వచ్చే వర్షాకాలం వరకు ప్రజలకు తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఖరీఫ్ పంటలను రక్షించేందుకు కాలువల ద్వారా విడుదల చేసే నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా పర్యవేక్షించాలని, మధ్యలో మోటార్లతో నీటిని తోడకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాబోయే నెలల్లో విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉందని, మార్కెట్ నుంచి కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ విద్యుత్ లభ్యత పరిమితంగా ఉందని తెలిపారు. కాలువల ద్వారా నీరు అందక రైతులు బోరుబావులపై ఆధారపడితే విద్యుత్ వినియోగం పెరిగి సబ్‌స్టేషన్లపై భారం పడుతుందని, సరఫరాలో అంతరాయాలు ఏర్పడే ప్రమాదం ఉందని వివరించారు. వచ్చే 7 నుంచి 8 నెలల పాటు విద్యుత్ రంగంలో సమస్యలు తలెత్తకుండా ట్రాన్స్‌కో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, ట్రాన్స్‌కో, డిస్కంల మధ్య సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఓవర్‌లోడ్, సాంకేతిక సమస్యలు, క్షేత్రస్థాయి మరమ్మతులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. ఉపాధి హామీ పనుల ద్వారా నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఫారంపాండ్లు, మ్యాజిక్ ఇంకుడు గుంతలు, బోరు రీచార్జ్ గుంతలు, కమ్యూనిటీ సోక్ పిట్లు, రూఫ్‌టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలను పెద్దఎత్తున చేపట్టాలని తెలిపారు. కాలువల్లో పూడిక, పిచ్చిమొక్కలు తొలగించి నీటి సంరక్షణ ఆస్తులను అభివృద్ధి చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పెంచి వలసలను నివారించాలని సూచించారు. మున్సిపాలిటీల్లో అమృత్ పథకం పనులను వేగవంతం చేసి వచ్చే వేసవిలో తాగునీటి అవసరాలకు ఉపయోగపడేలా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కరీంనగర్ సహా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, జాప్యాన్ని నివారించేందుకు రాష్ట్రస్థాయిలో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితిని కోవిడ్ వంటి విపత్కర పరిస్థితిగా భావించి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, నిధులు ఉండటమే కాకుండా విద్యుత్, నీటి సరఫరా వ్యవస్థల్లో క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో 863 మి.మీ. వర్షపాతం నమోదై సాధారణం కంటే 5 శాతం తక్కువగా ఉందని తెలిపారు. సుల్తానాబాద్‌లో 33 శాతం, ఎలిగేడులో 24 శాతం, జూలపల్లిలో 21 శాతం, మంథనిలో 20 శాతం లోటు వర్షపాతం నమోదైందని, మిగతా మండలాల్లో సాధారణ వర్షపాతం ఉందని వివరించారు. ఖరీఫ్‌లో డ్రై స్పెల్స్ నమోదు కాకపోవడంతో ప్రస్తుతం జిల్లాలో కరువు పరిస్థితులు లేవని, పంటలు సాధారణ స్థితిలో ఉన్నాయని పేర్కొన్నారు. సెప్టెంబర్ 2026 నాటికి సగటు భూగర్భ జలమట్టం 4.54 మీటర్ల లోతులో ఉందని, 12 మండలాల్లో అది 5 మీటర్ల లోపు ఉందని తెలిపారు. శ్రీరామసాగర్ ప్రాజెక్టు పరిధిలోని 2,12,036 ఎకరాల ఆయకట్టులో ప్రస్తుత ఖరీఫ్ పంటల రక్షణకు సుమారు 60 శాతం ప్రాంతానికి నీరు అందిస్తున్నట్లు చెప్పారు. శ్రీపాద ఎల్లంపల్లి జలాశయంలో 18.17 టీఎంసీల నీరు అందుబాటులో ఉందన్నారు. యాసంగిలో నీటి వనరులు సరిపోని ప్రాంతాల్లో వరి సాగును తగ్గించి మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఇతర వాణిజ్య పంటల వైపు రైతులను మళ్లించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గ్రామస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్‌తో పోలిస్తే ఈ ఏడాది అదే నెలలో విద్యుత్ వినియోగం 72.68 మిలియన్ యూనిట్లు పెరిగిందని, వ్యవసాయ సర్వీసులకు రోజుకు సగటున 11 గంటల త్రీఫేజ్ విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. విద్యుత్ నెట్‌వర్క్ బలోపేతానికి 862 కొత్త డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, 35 ఫీడర్లు, 6 సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. సమీక్షలో పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్షతోపాటు అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, వ్యవసాయ, సాగునీటి, విద్యుత్, మిషన్ భగీరథ, భూగర్భ జలాలు, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖల అధికారులు పాల్గొన్నారు.



బతుకమ్మ, దసరా ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలి

ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లిలో దసరా రోజున రావణ దహన కార్యక్రమం

ఘనంగా బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్

పెద్దపల్లి, ప్రభాతవార్త: బతుకమ్మ, దసరా ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పిలుపునిచ్చారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకొని పెద్దపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే రామ్‌లీలా (రావణ దహనం) ఏర్పాట్లను, పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట వద్ద బతుకమ్మ ఏర్పాట్లను స్థానిక ప్రజా ప్రతినిధులతో, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం పెద్దపల్లి పట్టణ శివారులో (నిమ్మనపల్లి నిట్టూరు రోడ్డు) పెద్దపల్లి రైతులకు, ఎల్లమ్మ గుండమ్మ చెరువు లోకి వెళ్ళే కాలువ తూమును స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. పెద్దపల్లి ప్రజలంతా దసరా రోజున జరిగే రావణ దహన కార్యక్రమానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు గుజ్జుల కుమార్, మొల్మూరి కమల్, తోట ఫణింద్ర, దొడ్డుపల్లి జగదీష్, మంథని నర్సింగ్, నాంసాని శ్రీనివాస్, సుధమల్ల అమ్రేష్, భూతగడ్డ సంపత్, సింగిల్ విండో ముత్యాల నరేష్, చైర్మన్, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకతకు ప్రాధాన్యం: డీసీపీ బి. రాం రెడ్డి

పోలీసు విధుల్లో సాంకేతికత వినియోగంపై ప్రత్యేక శిక్షణ

బసంత్‌నగర్‌లో ఒకరోజు కార్యక్రమం

పెద్దపల్లి, ప్రభాతవార్త: నూతన నేర చట్టాలు, ఆధునిక సాంకేతిక వ్యవస్థలపై అవగాహన పెంచుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పెద్దపల్లి జోన్ పోలీసు సిబ్బందికి డీసీపీ బి. రాం రెడ్డి సూచించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాలతో ఆయన ఆధ్వర్యంలో శనివారం బసంత్‌నగర్‌లోని అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారం సమావేశ మందిరంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నేరాల పరిశోధనలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, నూతన నేర చట్టాలు, నేరాలు-నేరస్తుల గుర్తింపు వ్యవస్థ, సమగ్ర నేర న్యాయ వ్యవస్థ, విభాగాల వారీగా పోలీసుల విధులు, ఫిర్యాదుల నిర్వహణతో పాటు ఈఎఫ్ఐఆర్, ఈసమన్లు, ఈఛార్జ్‌షీట్ దాఖలు ప్రక్రియలపై సిబ్బందికి వివరించారు. ఫిర్యాదుదారులతో గౌరవప్రదంగా వ్యవహరించడం, ఫిర్యాదులను సమర్థంగా పరిష్కరించడం, అందుబాటులో ఉన్న సాంకేతిక వ్యవస్థలను సరిగ్గా ఉపయోగించడం, విధుల్లో జవాబుదారీతనం పాటించడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. పోలీసు సిబ్బంది చట్టాలు, సాంకేతికతపై పూర్తి అవగాహనతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే ఈ కార్యక్రమ ఉద్దేశమని డీసీపీ పేర్కొన్నారు. గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణతో పాటు వివిధ సర్కిళ్ల ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, స్టేషన్ రైటర్లు, రిసెప్షన్, కోర్టు కానిస్టేబుళ్లు, సీసీటీఎన్ఎస్ రైటర్లు పాల్గొన్నారు.



మెట్‌పల్లిలో స్నేహా స్కానింగ్ సెంటర్‌ను సందర్శించిన డాక్టర్ రఘు

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్ పల్లి పట్టణంలో డాక్టర్ ఆడెపు స్నేహ, రేడియాలజిస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్నేహా స్కానింగ్ సెంటర్‌ను తెలంగాణ రక్షణ సేన కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రఘు శనివారం సందర్శించారు. ఈ నెల 15వ తేదీన స్నేహా స్కానింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించగా, ఈ సందర్భంగా డాక్టర్ రఘు స్కానింగ్ సెంటర్‌ను సందర్శించి అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. పట్టణ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన ఈ స్కానింగ్ సెంటర్ అందుబాటులోకి రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆడెపు స్నేహ, డాక్టర్ చిలుక చైతన్యలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ స్నేహా స్కానింగ్ సెంటర్ మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, లింగంపల్లి సంజీవ్, ఆడెపు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



విద్యార్థులకు ఆన్‌లైన్‌లో వ్యాసరచన, ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలు

రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

ఈ నెల 26, 28 తేదీల్లోపు రచనలు, ఫొటోలు సమర్పించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకుని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల విద్యార్థులు, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, షార్ట్ ఫిల్మ్ రూపకర్తలకు రాష్ట్రస్థాయి ఆన్‌లైన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. అక్టోబర్ 21 నుంచి 31 వరకు నిర్వహించే వారోత్సవాల్లో భాగంగా ఈ పోటీలు చేపడుతున్నట్లు అక్టోబర్ 17న విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాల్లో వారి సేవలు, పోలీసుల కీర్తి ప్రతిష్టలను చాటే అంశాలపై ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలు ఉంటాయని తెలిపారు. 2025 అక్టోబర్ నుంచి 2026 అక్టోబర్ వరకు తీసిన 3 ఫోటోలు, గరిష్ఠంగా 3 నిమిషాల నిడివి గల షార్ట్ ఫిల్మ్‌లను అక్టోబర్ 28లోపు https://forms.gle/gVpPmmWFrWZNNRBF6 లింక్ ద్వారా పంపాలని సూచించారు. 6 నుంచి 12వ తరగతి విద్యార్థులు సైబర్ నేరాల నివారణలో పోలీసు-పౌరుల పాత్ర లేదా డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు మాదకద్రవ్యాలకు ఎలా దూరంగా ఉండాలనే అంశాలపై వ్యాసాలు రాయవచ్చు. డిగ్రీ నుంచి పీజీ విద్యార్థులు సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర లేదా తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో తమ పాత్రపై తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో వ్యాసాలు సమర్పించవచ్చు. వ్యాసాలు 500 పదాలకు మించకుండా అక్టోబర్ 26లోపు https://forms.gle/YkeKUscWu5LFYWFH7 లింక్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతలకు బహుమతులు అందజేయడంతో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న ఈ పోటీల్లో విద్యార్థులు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సీపీ పిలుపునిచ్చారు.



రైతులకు సేవ,అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలి

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ..

మానకొండూర్, ప్రభాతవార్త:

రైతులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం పనిచేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు.శనివారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) నూతన చైర్మన్ రేవెల్లి రాజలింగం, వైస్ చైర్మన్ రేమిడి శ్రీనివాస్ రెడ్డితో పాటు పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ మార్కెట్ కమిటీ సేవలను మరింత విస్తరించాలని అన్నారు. రైతులకు అవసరమైన సేవలు సులభంగా అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, మార్కెట్ కమిటీ అభివృద్ధికి పాలకవర్గ సభ్యులంతా సమష్టిగా కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల రైతులకు కూడా మార్కెట్ కమిటీ సేవలు మరింత చేరువయ్యేలా పనిచేయాలని కోరారు. అనంతరం నూతన ఏఎంసి పాలకవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో



ఏఎంసీ చైర్మన్ రేవెల్లి రాజలింగం, వైస్ చైర్మన్ రేమిడి శ్రీనివాస్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు ఎర్రోళ్ల కవిత, తమిశెట్టి రాజేష్, రామినేని రమణయ్య, కనకం అశోక్, రాపాక రాజేశ్వర్, కుంభం చిరంజీవి, కొత్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మందల సంపత్ రెడ్డి, ముక్కెర సతీష్ కుమార్, ఏ. రామాంజనేయులు, దూలం వీరస్వామి, విశ్వనాథుల వీరకుమార్ , మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మానకొండూర్, ఊటూరు పీఏసీఎస్ చైర్మన్లు నాగిశెట్టి రాజయ్య, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు మర్రి ఓదెలు, రాముడు తిరుమల్ రెడ్డి, గుడాల మహేందర్, మండల నాయకులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ట్రాక్టర్

యువకుడికి తీవ్ర గాయాలు, పరిస్థితి విషమం.

మానకొండూర్, ప్రభాతవార్త

మండలంలోని మద్ది కుంట గ్రామంలో శనివారం ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో పచ్చునూరు గ్రామానికి చెందిన కసిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి (24) అనే యువకుడికి తీవ్ర గాయాలై, పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ఆస్పత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. స్థానికులు,గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. పచ్చునూర్ గ్రామానికి చెందిన కసిరెడ్డి తిరుపతిరెడ్డి కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం మద్దికుంట గ్రామం వైపుకు వెళ్తుండగా, వేగురుపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ మద్దికుంట నుండి పచ్చునూర్ వైపు వెళ్తుండగా గ్రామ సరిహద్దులో ప్రధాన మూలమలుపు వద్ద ట్రాక్టర్ డ్రైవర్ నిరక్ష్యంగా నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో బైక్ పై ఉన్న విష్ణువర్ధన్ రెడ్డి కిందపడి ట్రాక్టర్ ముందు భాగంలో ఇరుక్కపోయి కొంత దూరం ట్రాక్టర్ దూసుకెళ్లిపోయింది. స్థానిక ప్రజలు తక్షణమే ఘటన స్థలానికి చేరుకొని ట్రాక్టర్ ఇంజన్ వెనక భాగంలో ఇరుక్కుపోయిన విష్ణువర్ధన్ ను ఇంజన్, ట్రైలర్ ను విడదీసి బయటకు తీసిన్నారు. తీవ్ర గాయాలైన యువకుడిని చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. కరీంనగర్ ఆస్పత్రిలో చికిత్స చేపట్టగా,



తీవ్రగాయాలైన విష్ణువర్ధన్ రెడ్డి పరిస్థితి విషమించిందని అక్కడినుండి హైదరాబాదులోని యశోద ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. హైదరాబాదులో బీటెక్ పూర్తి చేసి దసరా పండుగ కోసం తన స్వగ్రామానికి విష్ణువర్ధన్ రెడ్డి వచ్చినట్లు తెలిపారు. సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ బీములు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ అతివేగం నిరక్ష్యం వల్లే గ్రామంలో పండగ పూట ప్రమాదం చోటు చేసుకుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లు ఇష్టరాజ్యంగా అతివేగంగా నడుపుతున్నారని, దీంతో స్థానిక ప్రజలకు ఎప్పుడు ఏమి జరుగుతుందేమోనని భయభ్రాంతులకు గురవుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడుగా బాల్ రెడ్డి

తెలంగాణ విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల రవీందర్ గౌడ్ డిమాండ్

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :

విద్యా హక్కు చట్టం ప్రకారం అన్ని ప్రైవేటు, అన్‌ఎయిడెడ్ విద్యా సంస్థల్లో బలహీన వర్గాల పిల్లలకు 25 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని "తెలంగాణ విద్యార్థి సేన" వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల రవీందర్ గౌడ్ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. కరీంనగర్‌లో నిర్వహించిన తెలంగాణ విద్యార్థి సేన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.విద్యా శాఖ అధికారుల నిరక్ష్యంపై ధ్వజమెత్తారు జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ 2009 విద్యా హక్కు చట్టం సెక్షన్ 12(1)(సి) ప్రకారం ప్రతి ప్రైవేటు విద్యా సంస్థ ప్రాథమిక విద్యలో పేద, బలహీన వర్గాల పిల్లలకు 25!! సీట్లు కేటాయించి ఉచిత విద్యను అందించాల్సి ఉందన్నారు. అయితే, ఈ నిబంధనలను పాటించని ప్రైవేట్ యాజమాన్యాలపై ఫిర్యాదులు చేసినా విద్యా శాఖ అధికారులు పట్టించుకోకుండా వారికి కొమ్ము కాస్తున్నారని ఆయన ఆరోపించారు. జీ .ఓ .ఎం ఎస్ . నంబర్ . 1 (1994) ప్రకారం పాఠశాలల అనుమతుల కోసం ల్యాండ్ ఎన్ ఓ సీ , ఫైర్ సేఫ్టీ , స్ట్రక్చరల్‌సర్టిఫికేట్లు 2020-2026 విద్యా సంవత్సరాలకు సంబంధించిన ఫీ స్ట్రక్చర్ ప్రతులు సమర్పించాల్సి ఉండగా, ప్రైవేట్ సంస్థలు నిబంధనలను తుంగలో తొక్కి అనుమతులు పొందుతున్నాయని మండిపడ్డారు. ఆటస్థలాల లోపం: ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉండాల్సిన ఆట స్థలాలు లేకపోయినా అధికారులు



చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు .ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలి: ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, లెక్చరర్లకు ఉద్యోగ భద్రత, భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. చదువుపేరుతో విద్యార్థులను, ఉద్యోగాల పేరుతో ఉపాధ్యాయులను ప్రైవేటు యాజమాన్యాలు తీవ్రంగా దోచుకుంటున్నాయని రవీందర్ గౌడ్ ఆరోపించారు.

ఖోఖో పోటీల్లో జిల్లాకు కాంస్య పతకం

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

45 వ రాష్ట్ర స్థాయి జూనియర్స్ బాల బాలికల ఖోఖో పోటీలలో బాలుర జట్టుకు కాంస్య పతకం లభించింది. అక్టోబర్ 15 నుండి రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ఉమ్మడి తెలంగాణ రాష్ట్రం నుండి 12 జట్లు తలపడగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు కాంస్య పతకం లభించింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు, సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బాలుర జట్టును అభినందించారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై. మహేందర్ రావు, రాష్ట్ర టెక్నికల్ అఫిషియల్ మెంబర్



వంగపల్లి సూర్యప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ఐ ఆఫ్ పోలీస్ కుమారస్వామి, జిల్లా భాద్యులు డా.ఎ రవీందర్,కట్ట సంతోష్,యోగేష్, కోచ్ లు డప్పు రమేష్,వెంకటేష్,దుర్గాదాస్ పాల్గొన్నారు.

అగ్గిమల్లలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

రూ.4.30 లక్షల విలువైన చెక్కులు అందజేత



గొల్లపల్లి, ప్రభాతవార్త

:గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్డూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ కంకణాల వసంత లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 14 మంది లబ్ధిదారులకు రూ.4 లక్షల 30 వేల విలువైన చెక్కులను శనివారం అందజేశారు.ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్సలు పొందిన బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందిన ఆర్థిక సాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సహాయాన్ని అందించడంలో ప్రజాప్రతినిధులు చొరవ చూపడం అభినందనీయమని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తిరుపతి, ఉపసర్పంచ్ తడవేని నరేష్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సట్ట ఎల్లయ్య,నాయకులు పందిరి రాజన్న, ఎండీ రఫీ, శ్యామల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడుగా బాల్ రెడ్డి

చిగురుమామిడి, ప్రభాత వార్త



:పీఆర్టీటియు టి ఎస్ తెలంగాణ 6వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం 15, 16 తేదీలలో నలగొండ జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులుగా సుంకరి బిక్షం గౌడ్, ప్రధాన కార్యదర్శిగా భట్టాపురం మధుసూదన్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వారితో పాటు రాష్ట్ర కార్యవర్గంలో చిగురుమామిడి మండలం నుండి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడుగా దుబ్బాక బాల్ రెడ్డిని ఐదవ సారి ఎన్నుకోవడం జరిగినట్లు సంఘ నాయకులు తెలిపారు. అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉప్పల ప్రతాపరెడ్డి, ముద్ర కోల మురళి, బండి శంకర్, దూడం కుమారస్వామి, మహిళా ఉపాధ్యాక్షరాలుగా విజయలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శులుగా బి ఓదెల్ కుమార్ ,ఎస్ తిరుపతి రెడ్డి, జి శివరాం సిహెచ్ సుజాత తదితరులను ఎంపిక చేయడం జరిగిందన్నారు .దీనికి సహకరించిన ఎమ్మెల్సీ పాల్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సుంకరి బిక్షం గౌడ్ , భట్టాపురం మధుసూదన్ రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముసుకు తిరుపతి రెడ్డి, లక్ష్మీనారాయణకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు చిగురుమామిడి మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు,ఇనుకొండ లింగారెడ్డి మల్లినాథ శాస్త్రి లు పాల్గొన్నారు

చెన్నై షాపింగ్ మాల్ వద్ద ఆటోలో మరిచిపోయిన

బంగారం, నగదు బ్యాగ్ సురక్షితం.. బాధితురాలికి అందజేత

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త



ఆటోలో ప్రయాణిస్తూ పొరపాటున తన హ్యాండ్ బ్యాగ్‌ను మరిచిపోయిన ఓ మహిళకు, పోలీసులు, ఆటో యూనియన్ నాయకుల చొరవతో ఆమె విలువైన వస్తువులు సురక్షితంగా చేరాయి.బాధితురాలి వివరాల ప్రకారం.. అక్టోబర్ 15వ తేదీ రాత్రి 8 గంటల ప్రాంతంలో చెన్నై షాపింగ్ మాల్ వద్ద ఆటో ఎక్కిన మహిళ, విద్యానగర్‌లో దిగారు. అయితే అనుకోకుండా తన హ్యాండ్ బ్యాగ్‌ను ఆటోలోనే మరిచిపోయారు. ఆ బ్యాగులో 8 గ్రాముల బంగారం, రూ. 12,000 నగదు ఉన్నాయి.బాధిత మహిళ వెంటనే కరీంనగర్ ఆటో కార్మిక నాయకులను సంప్రదించి విషయం తెలిపారు. స్పందించిన యూనియన్ నాయకులు వెంటనే అప్రమత్తమై పోలీసుల సహకారంతో ఆటోను, డ్రైవర్‌ను గుర్తించారు.టూ టౌన్ సీఐ సృజన్ రెడ్డి, ఎస్సై శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుల్ ఆధ్వర్యంలో బాధితురాలికి ఆ బ్యాగును భద్రంగా అందజేశారు. ఈ సత్కార్యానికి సహకరించిన ఆటో డ్రైవర్ ఆవు దుర్గి బాబును అందరూ అభినందించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆటో కార్మిక సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బండారు సంపత్ పటేల్, ఉపాధ్యక్షులు కొత్తూరు సత్యనారాయణ, ఇరవేణి కుమార్, సహాయ కార్యదర్శి వాల్క రమేష్, ఈసీ మెంబర్ కురుమాచలం వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు. బాధితురాలు పోలీసులకు, ఆటో యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలోని హనుమాన్ నగర్‌లో దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం హనుమాన్ నగర్ యువసేన ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవి మండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్ల మధ్య నిర్వహించిన ఈ వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. వేద మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల నడుమ పురోహితులు శాస్త్రోక్తంగా శివపార్వతుల కల్యాణాన్ని జరిపించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ కల్యాణ మహోత్సవంలో గంగుల నందు దంపతులు, 8వ వార్డు కౌన్సిలర్ విష్ణు దంపతులు, బత్తుల రామారావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివపార్వతుల కల్యాణాన్ని తిలకించేందుకు హనుమాన్ నగర్‌తో పాటు ఆదర్శ్ నగర్‌కు చెందిన భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దీంతో దేవి మండపం ఆధ్యాత్మిక వాతావరణంతో సందడిగా మారింది.కల్యాణ మహోత్సవం అనంతరం హనుమాన్ నగర్



యువసేన ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తి కార్యక్రమాలతో పాటు అన్నదానం నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

ఈనెల 23న కలెక్టరేట్ ముట్టడి

చందుర్తి : ప్రభాతవార్త

రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని చందుర్తి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మొకిలే విజేందర్ అన్నారు. చందుర్తిలో శనివారం మండల కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు విజేందర్ మాట్లాడుతూ.. రైతులకు సమయానికి విద్యుత్ సరఫరా కాకపోవడం, సాగునీరు అందకపోవడం వల్ల పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు.రైతులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించి, వారి పంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు..రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడి



కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుక రంజిత్, తిపిరెడ్డి మనోహర్ రెడ్డి, పాటి సుధ కర్, వెంకటేష్, ముకేశ్. రాకేష్,మర్రి మల్లేశం ముఖేష్ గౌడ్, జీవన్,,పత్తిపాక శ్రీనివాస్, తోట శంకర్, దివ్య సాగర్, బోరుగాయ తిరుపతి,రవి. రాజు తదితరులు పాల్గొన్నారు.

జోగాపూర్ దొంగతనం

నగదు, బంగారు, వెండి ఆభరణాలు అపహరణ.

.. సంఘటన స్థలాన్ని సందర్శించిన సీఐ రవీందర్

చందుర్తి: ప్రభాతవార్త

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు భారీ చోరీకి పాల్పడ్డారు. బాధితుడు ముత్యాల సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం.. రాత్రి సమయంలో ఇంట్లోకి చొరబడిన దుండగులు రూ. 80 వేల నగదుతో పాటు రెండు తులాల బంగారు నెక్లెస్, మూడు బంగారు చైన్లు, రెండు చేతుల కమ్మలు, రెండు ఉంగరాలు, మూడు జతల వెండి పట్టగొలుసులు, రెండు వెండి మొల్తాడులను ఎత్తుకెళ్లారు. ఉదయం చోరీ జరిగిన విషయాన్ని గుర్తించిన బాధితులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చందుర్తి సిఐ రవీందర్ చేరుకొని విచార చేపట్టారు.పోలీసులు వివరాలు సేకరించారు. డాగ్ స్క్వాడ్, వేలిముద్రల



నిపుణుల బృందం ఆధారాలను సేకరిస్తున్నాయి. ఈ ఘటనపై ఎస్సై రమేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. అలాగే గ్రామంలో వట్టెంల తిరుపతి ఇంట్లో కూడా దొంగలు చొరబడి బంగారాన్ని అపహరించారు. బతుకమ్మ దసరా పండుగ వేళ దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏ రవీందర్ సూచించారు.

కోనరావుపేటలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

.ప్రభాత వార్త కోనరావుపేట

కోనరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్లమెంట్ కోకన్వీనర్ ఆడెపు రవీందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో వివిధ మోర్చాల్లో నూతనంగా పదవులు పొందిన నాయకులను కోనరావుపేట మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడిగా ఎంపికైన జింక వెంకటి, జిల్లా ఎస్టీ మోర్చా నాయకుడు అజ్మీరా జయరాం (అజ్మీరా తండా సర్పంచ్), జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి తంగళ్లపల్లి రాములు, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులుగా ఎంపికైన బెంద్రం శ్రీనివాస్, మోత్కూ మోహన్‌లను నాయకులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టె



రాంచంద్రం, మండల ప్రధాన కార్యదర్శులు బైరోగోని సురేష్ గౌడ్, ఎక్కలదేవి జలందర్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు చింతల పరశురాములు, చీకటి మధు, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు అజ్మీరా వినోద్, చల్ల జితేందర్ రెడ్డి, కడ్లర్ల వికాస్, దుర్గం తిరుపతి, పాక మహేష్, గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు దుర్ల శంకర్, పొన్నం మహేష్, బాలరాజు, పిల్లి వెంకటేష్, బోయిని నర్సయ్య, అంకమల్ల శంకర్, సుమన్, బోయిని తిరుపతి, అరుణ్, మనోజ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు బతుకమ్మ కానుక



ప్రభాత వార్త కోనరావుపేట

బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలోని 5వ వార్డు మహిళలకు వార్డు మెంబర్ ఆరే పరశురాములు చీరలను పంపిణీ చేశారు. పండుగ సందర్భంగా మహిళలకు చీరలు అందజేసి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు సంతోషంగా పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆరే లత మహేందర్ పాల్గొన్నారు.

దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్రభాత వార్త కోనరావుపేట



కోనరావుపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవారిని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని అమ్మవారి మండపాల్లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దుర్గాదేవి అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అమ్మవారి కృపతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షి ంచారు.

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్ తెలిపారు.సద్దుల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ వైభవాన్ని ప్రపంచానికి చాటిన వేడుక బతుకమ్మ పండుగ

బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండల కేంద్రంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి మాట్లాడుతూ భారత దేశంలోనే గొప్ప పండుగని తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని తెలిపారు.బోయిన్ పల్లి గ్రామ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

జమ్మికుంట బస్టాండ్‌లో కత్తులతో దాడి

నలుగురు యువకులకు గాయాలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని బస్టాండ్ పరిసరాల్లో కత్తులతో దాడి ఘటన కలకలం రేపింది. వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన యువకులు ఇరువర్గాలుగా విడిపోయి కత్తులతో దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో చిన్నాల అనిల్, మహేష్, శ్రీకాంత్, సాయి అనే నలుగురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆర్థిక లావాదేవీల కారణంగానే ఈ దాడి జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గాయత్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ గాయత్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం ఆలయంలో నిర్వహించిన విశేష ఖికమల అర్చనఖి పూజా కార్యక్రమంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొని,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆమెకు వేదాశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.నవరాత్రుల సందర్భంగా ఆలయంలో ప్రతినిత్యం నిర్వహిస్తున్న శోభాయమాన పూజా కార్యక్రమాలతో పరిసరాలన్నీ ఆధ్యాత్మిక పరిమళాలతో విలసిల్లుతున్నాయి.ఈ వేడుకల్లో పట్టణ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు.

రేచపల్లిలో దుర్గాదేవిని దర్శించుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త :



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న దుర్గాదేవి ఉత్సవాల పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బి ఆరెస్ కార్యకర్తలు, శ్రీ దుర్గా సేవా సమితి సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

దుర్గామాత మండపాల వద్ద జువ్వాడి నర్సింగరావు పూజలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త : దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల వద్ద తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కృషి పంటలు బాగా పండి ప్రజల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కౌన్సిలర్ ఎడ్ల జలజ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్, జిందం లక్ష్మీనారాయణ, ఎడ్ల రమేష్,వెంకటేష్, మేకల నర్సయ్య, స్థానిక వార్డుల ప్రజలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు



తక్కల్లపల్లిలో ఎంపీ నిధులతో మంజూరైన హైమాస్ లైట్లు ప్రారంభం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తక్కల్లపల్లి గ్రామంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి ఎంపీ నిధులతో మంజూరైన హైమాస్ లైట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డా.బోగ శ్రావణి ముఖ్య అతిథిగా హాజరుకాగా,గ్రామ సర్పంచ్ వడ్లూరి శంకరమ్మ,ఉపసర్పంచ్ కచ్చు మునిరాజులతో కలిసి హైమాస్ లైట్లను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డా.బోగ శ్రావణి మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, ప్రజల నిత్యవసరాలను తీర్చడానికి ఎంపీ అరవింద్ ధర్మపురి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.గ్రామాల సమగ్ర అభివృద్ధి,ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలే ధ్యేయంగా ఆయన ఎంపీ నిధులను ప్రజా అవసరాలకు అనుగుణంగా కేటాయిస్తూ వినియోగిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్లూరి శంకరమ్మ,ఉపసర్పంచ్ కచ్చు మునిరాజు,వార్డ్ మెంబర్లు దయ్యాల రజిని,నారపాక రాజేష్, చంద్రకళ,కుర్మా సంఘం అధ్యక్షులు దయ్యాల రాజమల్లు, కిసాన్ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ గుర్రాల తిరుపతిరెడ్డి, అనంతరం ఉపసర్పంచ్ బత్తిని సునంద తిరుపతి,పొలాస ఉపసర్పంచ్ సంగ తిరుపతితో పాటు స్థానిక గ్రామ నాయకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

శ్రీ వెంకటేశ్వర ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

కోరుట్ల, ప్రభాతవార్త :

శ్రీ వేంకటేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర వెలువ సంక్షేమ



శాఖ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం స్థానిక ఆలయంలో శనివారం జరిగింది. ఆలయ చైర్మన్ గా ఎతిరాజం నరసయ్య, ధర్మకర్తలుగా నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, చిట్యాల పద్మ, గొడికె రాములు, చిలువేరి విజయ్, ఎక్స్ అఫీషియో మెంబర్గా ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి లచే జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం రాజమొగిలి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర దేవాలయ నూతన అధ్యక్షులు కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన అధ్యక్ష కార్యవర్గ సభ్యులు ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆలయంలో జరిగే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. అనంతరం కోరుట్ల పట్టణ బస్టాండ్ రోడ్ లో గల హనుమాన్ దేవాలయం నూతన కార్యవర్గ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఆలయ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నాయకులు అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్, ఆడెపు మధు, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, జిందం లక్ష్మీనారాయణ, ఎలిసెట్టి భూంరెడ్డి, ఈవో ఎం. విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

పల్లగుట్ట దేవాలయాల నిర్మాణానికి రూ.2.50 లక్షల విరాళం

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలం మన్నెగూడెం గ్రామ పరిధిలోని పల్లగుట్టపై ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న దేవాలయాల నిర్మాణానికి గ్రామానికి చెందిన వడ్లకొండ సాగర్ రూ.2 లక్షల 50 వేల విరాళాన్ని అందజేశారు. శుక్రవారం కోరుట్లలో మన్నెగూడెం పల్లగుట్ట దేవాలయాల కమిటీ సభ్యులకు ఈ మొత్తాన్ని అందించి ఆలయాల నిర్మాణానికి తనవంతు సహకారం అందించారు. ఆధ్యాత్మిక కేంద్రంగా పల్లగుట్టను అభివృద్ధి చేసేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దేవాలయాల నిర్మాణానికి భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం పనులకు తోడ్పడటంతో పాటు గ్రామంలో భక్తిభావాన్ని, సేవా దృక్పథాన్ని పెంపొందిస్తోందన్నారు. పల్లగుట్టపై దేవాలయాల నిర్మాణం పూర్తయితే భీమారం మండలంలోనే ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా, భక్తులను ఆకర్షించే పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలయాల నిర్మాణానికి సహకరిస్తున్న దాతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్. సత్యారావు, కొండ కిషన్ గౌడ్, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, సూర్య మెడికల్ రమేష్, తేలు నరేష్, కోమటి నాగరాజు, గంట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని మున్సిపల్ ఆధ్వర్యంలో స్థానిక పురపాలక సంఘ భవనంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నర్సింగరావు లు ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు బతుకమ్మ తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన పూల పండుగని, ఇది తెలంగాణ సంస్కృతి, సంప్ర దాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

పొన్న చెట్టు వాహనం పై శ్రీవారు

కోరుట్ల, ప్రభాతవార్త :



శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో స్వామి వారు పొన్న చెట్టు వాహనం పై ఊరేగారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. స్వామివారి శోభాయాత్రకు మహిళలు మంగళహారతులో స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ ఈవో విక్రం గౌడ్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, ఆలయ చైర్మన్ యతి రాజం నరసయ్య, నిర్వాహకులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.